జాతీయ దినపత్రిక
Postail Licence No. L/KNL/3-52(D) 2018 - 2020

# ఉదయం న్యూస్

ఎడిటర్ : సి. శేఖర్ యం
Published from Kurnool ---- Circulated by Andhrapradesh, Telangana & New Delhi

సంపుటి :03 | సంచిక :203 | పేజీలు 8 | వెల : 5 | శుక్రవారం 04 ఏప్రిల్ 2025






## మద్యం కుంభకోణం కేసు

**వైసీపీ ఎంపీ మిథున్ రెడ్డికి హైకోర్టులో ఎదురుదెబ్బ**

**ముందస్తు బెయిల్ పిటిషన్‌ను తిరస్కరించిన ధర్మాసనం**

**అమరావతి:** మద్యం కుంభకోణం కేసులో వైసీపీ ఎంపీ మిథున్ రెడ్డికి ఆంధ్రప్రదేశ్ హైకోర్టులో ఎదురుదెబ్బ తగిలింది. మిథున్ రెడ్డి దాఖలు చేసిన ముందస్తు బెయిల్ పిటిషన్‌ను ధర్మాసనం డిస్మిస్ చేసింది. వైసీపీ హయాంలో భారీ మద్యం కుంభకోణం జరిగిన సంగతి తెలిసిందే. దీనిపై గతేడాడి సెప్టెంబరు 23న సీఐడీ పోలీసులు కేసు నమోదు చేశారు. దీంతో కేసులో తన పేరు చేర్చి ఎక్కడ అరెస్టు చేస్తారేమో అనే భయంతో హైకోర్టును ఎంపీ మిథున్ రెడ్డి ఆశ్రయించారు. తనకు ముందస్తు బెయిల్ మంజూరు చేయాలని కోరుతూ పిటిషన్ దాఖలు చేశారు. అలాగే మధ్యంతర ముందస్తు బెయిల్ మంజూరు చేయాలని కోరుతూ అనుబంధ పిటిషన్ సైతం వేశారు. అయితే దీనిపై మార్చి 24న హైకోర్టులో వాదనలు జరిగాయి. ఇరువర్గాల వాదనలు విన్న ధర్మాసనం తీర్పును ఏప్రిల్ 3కి వాయిదా వేసింది. ఈ మేరకు మిథున్ రెడ్డి వేసిన పిటిషన్‌ను కొట్టి వేస్తూ తీర్పు వెలువరించింది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో వైసీపీ అధికారంలో ఉన్న ఐదేళ్లపాటు అన్ని ప్రభుత్వ శాఖలూ విధ్వంసం అయిన సంగతి తెలిసిందే. ఇదే క్రమంలో ఎక్సైజ్ శాఖలోనూ అనేక అక్రమాలు చోటుచేసుకున్నాయి. ప్రభుత్వమే మద్యం షాపులు తెరిచి విక్రయాలు చేపట్టింది. ఇష్టం వచ్చిన వారికి టెండర్లు కేటాయించింది. అలాగే వైసీపీ నేతలే మద్యం తయారు చేసి షాపులకు తరలించి వేల కోట్లు-గడించారని పెద్దఎత్తున ఆరోపణలు వచ్చాయి.

# తిరుపతి-పళని బస్ సర్వీస్ ప్రారంభం

**పుణ్యక్షేత్రాల సందర్శనకు మంచి అవకాశం**

**మంగళగిరిలో ప్రారంభించిన డిప్యూటీ సిఎం పవన్**




అమరావతి:తిరుపతి - పళని బస్సు సర్వీసును డిప్యూటీ- సీఎం పవన్ కల్యాణ్ ప్రారంభోత్సవం చేశారు. భక్తుల అవసరాలను అర్ధం చేసుకున్నాను.. అందుకే తిరుపతి-పళని బస్సు సర్వీసును ప్రారంభిస్తున్నాం అన్నారు.. మంగళగిరి జనసేన కార్యాలయంలో తిరుపతి - పళని బస్సు సర్వీస్ ప్రారంభోత్సవ కార్యక్రమం నిర్వహించారు.. ముఖ్య అతిథిగా డిప్యూటీ-సీఎం పవన్ కల్యాణ్ హాజరుకాగా.. ఈ కార్యక్రమంలో మంత్రి రాంప్రసాద్ రెడ్డి, ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ల నారాయణ, ఎండీ ద్వారకా తిరుమలరావు పాల్గొన్నారు.. కార్యక్రమంలో భాగంగా జ్యోతి ప్రజ్వలన చేసిన డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌కు వేద ఆశీర్వచనం చేశారు వేద పండితులు.. ఈ సందర్భంగా పవన్ కల్యాణ్ మాట్లాడుతూ.. మురుగన్ ఆలయాల సందర్శనలో భాగంగా పళని ఆలయానికి వెళ్లినప్పుడు కొందరు భక్తులు తిరుపతి బస్సు కావాలని విజ్ఞప్తి చేశారు.. భక్తుల విజ్ఞప్తి మేరకు సీఎం చంద్రబాబు దృష్టికి తీసుకువెళ్లగానే ఆమోదించారు.. తిరుపతి - పళని బస్సు సర్వీస్ ప్రారంభించటం ఆనందకరంగా ఉందన్నారు.. మురుగన్ భక్తుల కోరిక బలీయంగా ఉంది కాబట్టే అనుకున్న అర గంటలోనే శాంక్షన్ వచ్చింది.. ఇది భక్తులకు చాలా సౌకర్యంగా ఉంటుంది.. ఎంతో కాలంగా పళని వాసులు తిరుపతి బస్సు సర్వీస్ కోసం ఎదురు చూశారు.. ఫిబ్రవరిలో నేను వెళ్లిన సమయంలో భక్తుల అవసరాలను అర్ధం చేసుకుని బస్సు ఏర్పాటు- చేశాం అన్నారు.. కొత్త సర్వీస్ తో ప్రయాణ సమయం తగ్గుతుంది.. ఈ బస్సుతో సమీప ఆలయాలు కూడా సందర్శించవచ్చు.. ఈ బస్సు వల్ల రెండు ప్రాంతాల భక్తులకు ఉపయోగకరంగా ఉంటు-ంది.. బస్సు సర్వీస్ కు తోడ్పడిన సీఎం చంద్రబాబుకు డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్..ధన్యవాదాలు తెలిపారు



## స్థాయిని మరచి మాట్లాడుతున్న లోకేశ్

**అమరావతి:** నారా లోకేష్ అవకాశం వచ్చినప్పుడల్లా స్థాయిని మించి మాట్లాడుతు న్నారని మంత్రి నారా లోకేష్‌పై మాజీ మంత్రి అంబటి రాంబాబు తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు.. వైఎస్ జగన్ పై ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతున్నారని ఫైర్ అయ్యారు.. కళ్లు నెత్తి మీదకి ఎక్కి... వాపును బలుపు అనుకుని ఒళ్లు బలిసి లోకేష్ మాట్లాడుతున్నాడు.. లోకేష్ నీ స్థాయి ఏంటో తెలుసుకో.. 2019లో పార్టీ ఓడిపోవడానికి మీరు కూడా ఒక కారణం అని గుర్తుంచుకోండి.. తెలుగుదేశం పార్టీకి 23 సీట్లు వస్తే మీరు ఓడిపోయారు.. కూటమికి 164 సీట్లు వస్తే మీరు గెలిచారు అని వ్యాఖ్యానించారు.. అబద్ధాలు ఆడటంలో లోకేష్.. చంద్రబాబును మించిపోయాడు అని ఎద్దేవా చేశారు.. జగన్ తెచ్చిన కంపెనీలను లోకేష్ ఆయనే తెచ్చానని చెప్పుకుంటున్నాడు.. జగన్ తెచ్చిన కంపెనీలకు లోకేష్ శంకుస్థాపన చేస్తున్నాడు.. దావోస్ వెళ్లి చంద్రబాబు, లోకేష్ ఏం కంపెనీలు తెచ్చారు? అని ప్రశ్నించారు.

చంద్రబాబు 52 రోజులు పాటు జైలుకి వెళ్లిన ప్రిజనరి అని లోకేష్ గుర్తుపెట్టుకోవాలని అంబటి సెటైర్లు వేశారు.. మీ సహచర మంత్రివర్గ సభ్యులు.. నీ గురించి ఏం చెప్పుకుంటున్నారో ముందు తెలుసుకోవాలన్న ఆయన.. జగన్ కి జెడ్ ప్లస్ సెక్యూరిటీ ఇచ్చామని లోకేష్ చెప్తున్నాడు.. జగన్ మిర్చి యార్డుకు వచ్చినప్పుడు పోలీసులు సెక్యూరిటీని కల్పించలేదు.. జగన్ ప్రజల్లోకి వస్తే మీ సెక్యూరిటీ ఆపలేదు
అది గుర్తుపెట్టుకోండి అని హెచ్చరించారు.. మద్దతు ధరతో మిర్చి ఒక బస్తా ప్రభుత్వం కొనుగోలు చేస్తే నేను మీకు నమస్కారం చేస్తాను అన్నారు.. ఇక, మద్యపాన ప్రియులంతా చంద్రబాబుని తిట్టుకుంటున్నారు.



**సుప్రీం తీర్పు ప్రభుత్వానికి చెంపపెట్టు**

విద్యార్థులకు అండగా ఉంటామన్న రఘునందన్

2లో..





**పాస్టర్ ప్రవీణ్ మరణంపై దమారమే ఇందుకు నిదర్శనం**

**పల్లె నిద్రతో ప్రజా సమస్యలు గుర్తించండి**

**కేబినేట్ భేటీ తరవాత మంత్రులతో సిఎం చంద్రబాబు**

## వైకాపా కుటిల రాజకీయాలపై అప్రమత్తంగా ఉండాలి

అమరావతి: రాజకీయ లబ్ది కోసం బట్టకాల్చి మీద వేసే చర్యలకు వైకాపా దిగుతోం దని, ఇలాంటి వాటిపట్ల అప్ర మత్తంగా ఉండాలని మంత్రు లను సిఎం చంద్రబాబు హెచ్చరించారు. అలాగే పల్లె నిద్రతో ప్రజల సమస్యలు తెలుసుకోవాలన్నారు. ఇకపోతే పాస్టర్ ప్రవీణ్ మరణం విషయంలో ప్రభుత్వానికి చెడ్డపేరు తేవాలని వైసీపీ చూస్తోందని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు విమర్శించారు. కేబినెట్ సమావేశం అనంత రం మంత్రులతో ప్రత్యేకంగా భేటీ అయిన సీఎం.. పలు రాజకీయ అంశాలను ప్రస్తావించారు. ప్రవీణ్ మరణానికి సంబంధించి సీసీ కెమెరాల్లో ఒక్కో అంశం బయటకు వస్తోందన్నారు. ప్రవీణ్ డెత్ మిస్టరీ ఛేదనలో సీసీ కెమెరాలది కీలక పాత్ర అని చెప్పుకొచ్చారు. మనం అప్రమత్తంగా లేకుంటే.. బాబాయ్ గొడ్డలి, కోడికత్తి, గులకరాయి తరహాలో అన్నీ మనపైనే వేస్తారని అన్నారు. చేసిన మంచి చెప్పుకోవడానికి ఇబ్బందులు పడుతుంటే లేని నిందలు మనపై వేసే కుట్రలు చేస్తున్నారని మండిపడ్డారు. సోషల్ మీడియాలో మంచి ఉద్దేశంతో పోస్టులు పెడుతుంటే వాటిని వక్రీకరించి చెడు సందేశాలను వ్యాప్తి చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అన్నింటిపై అప్రమత్తంగా ఉంటూ కుట్రలను తిప్పికొడదా మని మంత్రులకు సీఎం సూచించారు. గత వైసీపీ ప్రభుత్వం ఔట్‌సోర్సింగ్ ఉద్యోగాలను ఆప్కాస్ ద్వారా దుర్వినియోగం చేసిందని విమర్శించారు. విచ్చలవిడి నియామకాలతో వ్యవస్థలను నాశనం చేశారన్నారు. ఒక టీటీడీలోనే 4వేల మంది ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులున్నారని తెలిపారు. ఔట్‌సోర్సింగ్ ఉద్యోగాలకు సరైన విధివిధానాలు అవసరమన్నారు. కేబినెట్ సబ్ కమిటీ ఏర్పాటు చేసి ఔట్

మిగతా 2లో



## పవన్ కళ్యాణ్‌తో నాగబాబు భేటీ

**అన్నకు శుభాకాంక్షలు తెలిపిన తమ్ముడు**

**అమరావతి:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ను గురువారం జనసేన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, ఎమ్మెల్సీ నాగబాబు మర్యాదపూర్వకంగా కలిశారు. విజయవాడలో వీరిద్దరూ ప్రత్యేకంగా సమావేశం అయ్యారు. అయితే, ఎమ్మెల్సీగా ప్రమాణ స్వీకారం చేసిన తర్వాత నాగబాబుకు డిప్యూటీ సీఎం పవన్ శుభాకాంక్షలు తెలియజేశారు. కాగా, ఇటీవల ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీగా ఎన్నికైన కొణిదెల నాగబాబు.. ఏప్రిల్ 2వ తేదీ నాడు ప్రమాణ స్వీకారం చేశారు. బుధవారం నాడు మధ్యాహ్నం ఎమ్మెల్సీగా ప్రమాణ స్వీకారం
చేసిన నాగబాబుకు మెగాస్టార్ చిరంజీవి శుభాకాంక్షలు తెలిపారు. ఆంధ్ర ప్రదేశ్ విధాన పరిషత్ సభ్యుడిగా ప్రమాణస్వీకారం చేసిన తమ్ముడు నాగబాబుకి అన్నయ్య, వదిన ఆత్మీయ అభినందనలు, ఆశీస్సులు తెలియజేస్తున్నామని ఎక్స్ వేదికగా రాసుకొచ్చారు.



**థాయ్‌లాండ్, శ్రీలంకలో పర్యటన**

బ్యాంకాక్ చేరుకున్న ప్రధాని మోడీ

2లో..



## మంగళగిరిని అద్భుతంగా అభివృద్ధి చేస్తా

క్రమంగా వరుసగా అభివృద్ధి కార్యక్రమాలు

ఉండవల్లిలో మన ఇల్లు -మన లోకేష్ కార్యక్రమం

దంపతులకు తొలిగా శాశ్వత నివాస పట్టా అందచేత

అభివృద్ధి కార్యక్రమాలను పూర్తి చేస్తామని లోకేశ్ హామీ

2లో..

## హైకోర్టులోనూ కొనసాగిన విచారణ

**7వతేదీకి వాయిదా వేసిన హైకోర్టు**



**హైదరాబాద్:** కంచ గచ్చిబౌలి భూముల వ్యవహారంపై హైకోర్టులో గురువారం మరోసారి విచారణ జరిగింది. 400 ఎకరాల్లో చెట్ల నరికివేత పనులు ఆపాలని దాఖలైన పిటిషన్లపై హైకోర్టు స్టే విధిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. కేసు విచారణను ఈ నెల 7వ తేదీకి వాయిదా వేసింది. అప్పటి వరకు ఆ భూముల్లో ఎలాంటి పనులు చేపట్టవద్దని ఆదేశించిన కోర్టు.. అప్పటిలోగా కౌంటర్ దాఖలు చేయాలని సూచించింది. హైకోర్టులో దాఖలైన ప్రజా ప్రయోజన వ్యాజ్యాలపై కౌంటర్ దాఖలు చేసేందుకు ఏజీ హైకోర్టును గడువు కోరారు. ఈ మేరకు కోర్టు కేసును వాయిదా వేసింది. ఇదిలా ఉండగా.. ఈ భూముల వ్యవహారంలో సుప్రీంకోర్టులోనూ విచారణ జరిగిన విషయం తెలిసిందే. సెంట్రల్ యూనివర్సిటీ వద్ద

మిగతా 2లో

ఉదయం

## సుప్రీం తీర్పు ప్రభుత్వానికి చెంపపెట్టు



హైదరాబాద్: హెచ్‌సీయూ భూముల విషయంలో సుప్రీం తీర్పు ప్రభుత్వానికి చెంపపెట్టులాంటిదని బిజెపి ఎంపి రఘునందన్ రావు అన్నారు. ఓవైపు విద్యార్థులు, ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నా ప్రభుత్వం పెడచెవిన పెట్టిందన్నారు. విద్యార్థులకు భాజపా అండగా ఉంటుందని ఆ పార్టీ ఎంపీ రఘునందన్‌రావు తెలిపారు. హైదరాబాద్‌లో ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. ప్రభుత్వ తీరుపై హెచ్‌సీయూ విద్యార్థుల పోరాట ఫలితంగానే కోర్టు తీర్పు వచ్చిందన్నారు. యూనివర్సిటీ భూముల పరిరక్షణ కోసం మేం కూడా పోరాడతాం. సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు రాష్ట్ర ప్రభుత్వం నడుచుకోవాలన్నారు. ప్రభుత్వ అనుమతి లేకుండా చెట్లు- కొట్టవద్దని వాల్టా చట్టం చెబుతోంది. ఒక్క చెట్టు- కొట్టడానికే అనుమతి అవసరమైతే.. వందల చెట్లు ఎలా కొట్టారు? మమ్మల్ని ఎవరూ ఏమీ చేయలేరని అనుకున్న ప్రభుత్వానికి సుప్రీం తీర్పు చెంపదెబ్బ వంటిదని రఘునందన్ పేర్కొన్నారు.

## థాయ్‌లాండ్, శ్రీలంకలో పర్యటన బ్యాంకాక్ చేరుకున్న ప్రధాని మోడీ



న్యూఢిల్లీ: ప్రధాని మోడీ బ్యాంకాక్ చేరుకున్నారు. అక్కడ ఘనస్వాగతం లభించింది. రెండు దేశాల పర్యటన కోసం గురువారం బయల్దేరి వెళ్లారు. గురువారం నుంచి థాయ్‌లాండ్, శ్రీలంకలో పర్యటించనున్నారు. థాయ్‌లాండ్ రాజధాని బ్యాంకాక్ ఎయిర్‌పోర్టులో దిగగానే మోడీకి ఘనస్వాగతం లభించింది. థాయ్‌లాండ్ అధికారులతో పాటు భారతీయులు భారీ స్వాగతం పలికారు. తొలుత రెండు రోజుల పాటు థాయ్‌లాండ్‌లో మోడీ పర్యటించనున్నారు. థాయ్‌లాండ్‌లో 6వ బిమ్‌స్టెక్ శిఖరాగ్ర సమావేశంలో మోడీ పాల్గొనన్నారు. పర్యటనలో భాగంగా థాయ్‌లాండ్ ప్రధాని పేటోంగ్‌టార్న్ షినవత్రాతో కూడా భేటీ అయి ఇరు దేశాల ద్వైపాక్షిక సంబంధాలపై చర్చించనున్నారు. ఇక సాయంత్రం బిమ్‌స్టెక్ సదస్సులో మోడీ పాల్గొంటారు. ఈ సదస్సులో భారత్‌తో పాటు- థాయ్‌లాండ్, బంగ్లాదేశ్, శ్రీలంక, నేపాల్, మయన్మార్, భూటాన్ దేశాల అధినేతలు పాల్గొననున్నారు. ఇక ఈ సదస్సులో సాంకేతిక, ఆర్థిక సహకారంపై చర్చించనున్నారు.

## పార్టీ మారిన ఎమ్మెల్యేల కేసు

న్యూఢిల్లీ :తెలంగాణలో పార్టీ మారిన పదిమంది బిఆర్‌ఎస్ ఎమ్మెల్యేల వ్యవహారంపై విచారణ పూర్తయ్యింది. సుప్రీం తీర్పును రిజర్వ్ చేసింది. ఎమ్మెల్యేలు పార్టీ మారిన వ్యవహారంపై గురువారం ఉదయం సుప్రీంకోర్టులో విచారణ జరిగింది. ఇదే అంశంపై బుధవారం కూడా సుదీర్ఘవిచారణ జరిగింది. ఇరుపక్షాల వాదనలు విన్న ధర్మాసనం తీర్పును రిజర్వ్ చేసింది. స్పీకర్ తరఫున సీనియర్ కౌన్సిల్ ముకుల్ రోహత్గీ వాదనలు వినిపించారు. గురువారం స్పీకర్ కార్యదర్శి తరఫున సింఘ్వి వాదనలు వినిపించారు. స్పీకర్ కార్యదర్శి తరఫున అభిషేక్ మను సింఘ్వి వాదనలు వినిపించారు. స్పీకర్ నిర్ణయానికి కాలపరిమితి విధించే విషయంలో ఇప్పటి వరకు ఎలాంటి తీర్పులు లేవని సింఘ్వి తెలిపారు. మణిపూర్ వ్యవహారం పూర్తిగా భిన్నమైనదని, ఆ ఒక్క విషయాన్ని ప్రత్యేకంగా పరిగణించారని అన్నారు. అలాగే రాణా కేసు పూర్తిగా ప్రత్యేకమైనదని, ప్రస్తుత ఆ అంశానికి సరిపోదని సింఘ్వి కోర్టుకు తెలిపారు. దీంతో రాణా కేసులో కోర్టు జోక్యం చేసుకుని అనర్హత విధించిందని జస్టిస్ గవాయ్ తెలిపారు. మీ దృష్టిలో రీజనబుల్ టైమ్ అంటే ఏంటి అని సింఘ్విని జస్టిస్ గవాయ్ ప్రశ్నించారు. న్యాయవాదులు ఇలాంటి కేసుల విషయంలో వ్యవహరించే విధానం చాలా ఇబ్బందికరంగా ఉందన్నారు. సుప్రీంకోర్టుకు వచ్చిన తర్వాత న్యాయవాదుల తీరు పూర్తిగా మారిపోతోందని జస్టిస్ గవాయ్ పేర్కొన్నారు. ఇటీవల సీఎం అసెంబ్లీలో మాట్లాడిన మాటలను కౌశిక్ రెడ్డి తరపు న్యాయవాది మరోసారి ప్రస్తావించారు. తెలంగాణలో ఉప ఎన్నికలు రావని, స్పీకర్ తరపున కూడా చెపుతున్నా అంటూ సీఎం రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలను న్యాయవాది ప్రస్తావించారు. అసెంబ్లీలో మాట్లాడితే ఏ కోర్టు నుంచి అయినా రక్షణ ఉంటుందని వ్యాఖ్యానించారని న్యాయవాది అన్నారు. దీంతో ముఖ్యమంత్రి కనీసం స్వీయ నియంత్రణ పాటించలేరా అని జస్టిస్ గవాయ్ ప్రశ్నించారు. గతంలో కూడా ఇలాంటి ఘటనే జరిగిందని, ఆ తర్వాత కూడా ఇలాగే వ్యవహరిస్తే ఎలా అని జస్టిస్ గవాయ్ అన్నారు. దీంతో అభిషేక్ మను సింఘ్వి మాట్లాడుతూ ప్రతిపక్షం నుంచి అంతకు మించిన రెచ్చగొట్టే వ్యాఖ్యలు ఉన్నాయన్నారు. ఇప్పుడు అవన్నీ అప్రస్తుతం అని ధర్మాసనం పక్కన పెట్టింది. సీఎం మాటలు కోర్టు దిక్కారం కింద తీసుకోవాల్సి వస్తుందని జస్టిస్ గవాయ్ అన్నారు. మేము సంయమనం పాటిస్తున్నామని, మిగతా రెండు వ్యవస్థలు అదే గౌరవంతో ఉండాలని జస్టిస్ గవాయ్ వ్యాఖ్యానించారు. స్పీకర్‌కు పిర్యాదు చేసిన తర్వాత కోర్టులో కేసులతో తీవ్రస్థాయిలో ఒత్తిడి తీసుకురావాలని చూసారని సింఘ్వి అన్నారు. సింగిల్ జడ్జి ఇచ్చిన సూచనలను సానుకూలంగా తీసుకుని ఉంటే కేసు ఇక్కడివరకు వచ్చేది కాదని జస్టిస్ గవాయ్ అభిప్రాయపడ్డారు. సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేసి విచారణకు వచ్చిన తర్వాతే నోటీసులు ఇచ్చారని గవాయ్ అన్నారు. ఈ క్రమంలో మణిపూర్ వ్యవహారం, రాణా కేసుతో పాటు మరికొన్ని అంశాలను అభిషేక్ సింఘ్వి కోర్టుకు వివరిస్తూ వాదనలు ముగించారు. అభిషేక్ మను సింఘ్వి వాదనలు ముగియడంతో.. పిటీషనర్ల తరపున కౌశిక్ రెడ్డి తరపు న్యాయవాది ఆర్యామ సుందరం మరోసారి చివరి వాదనలు వినిపించారు. మహారాష్ట్ర వ్యవహారం సుభాష్ దేశాయ్ కేసులో స్పీకర్ నిర్ణయంపై సుప్రీంకోర్టు స్పష్టంగా ఆదేశాలు ఇచ్చిందన్నారు. స్పీకర్‌కు తగిన ఆదేశాలు ఇవ్వడానికి సుప్రీంకోర్టుకు అన్ని అధికారాలు ఉన్నాయన్నారు. సుభాష్ దేశాయ్ కేసులో స్పీకర్ తప్పక తగిన సమయంలో నిర్ణయం తీసుకోవాల్సి ఉంటుందని రాజ్యాంగ ధర్మాసనం తీర్పులో పేర్కొందని న్యాయవాది ఆర్యామ సుందరం అన్నారు. జనవరిలో సుప్రీంకోర్టు విచారణ ప్రారంభించాక స్పీకర్ నోటీసులు ఇచ్చారని, మూడు వారాలు సమయం ఇచ్చారని, ఆ మూడు వారాల సమయం కూడా పూర్తి అయిందని న్యాయవాది ఆర్యామ సుందరం అన్నారు. నోటీసులు పంపిన సమాచారం కూడా ప్రతిపక్ష నేతకు ఇవ్వలేదని న్యాయవాది పేర్కొన్నారు. సీఎం రేవంత్ రెడ్డి అసెంబ్లీలో చేసిన వ్యాఖ్యలు మరోసారి ప్రస్తావించారు. దీనిపై న్యాయవాది ముకుల్ రోహత్గీ అభ్యంతరం చెప్పారు. ధర్మాసనం కూడా తాము ఆ విషయంలోకి వెళ్లడం లేదని స్పష్టం చేసింది. దీంతో బీఆర్ఎస్ పిరాయింపు ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్‌పై విచారణ సుప్రీంకోర్టులో ముగిసింది. ఇరువైపు వాదనలు విన్న న్యాయస్థానం తీర్పును రిజర్వు చేసింది. అయితే 8 వారాల్లోగా తీర్పు ఇవ్వాలని సుప్రీం కోర్టును న్యాయవాది ఆర్యమ సుందరం కోరారు.

# మంగళగిరిని అద్భుతంగా అభివృద్ధి చేస్తా



గుంటూరు: యువగళం పాదయాత్రలో ఇచ్చిన హామీలో భాగంగా మంగళగిరి నియోజకవర్గంలోని తాడేపల్లి మండలం ఉండవల్లిలో సీతామహాలక్ష్మికి మంత్రి నారా లోకేష్ ఇంటి పట్టా అందించారు. గురువారం మంగళగిరి నియోజకవర్గం ఉండవల్లిలో మన ఇల్లు మన లోకేష్ కార్యక్రమం నిర్వహించారు. ఇందులో భాగంగా రాజమండ్రి గోవిందు, సీతామహాలక్ష్మి దంపతులకు ఉండవల్లిలో తొలి శాశ్వత ఇంటి పట్టాను మంత్రి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కుప్పం, హిందూపూర్ లాగా మంగళగిరిని టిడిపి కంచుకోటగా నిర్మిస్తానని అన్నారు. ఈరోజు కూటమి ప్రభుత్వంలో పేదలందరికీ ఉచితంగా ఇంటి పట్టాలు ఇవ్వాలని లక్ష్యంగా పెట్టుకున్నాం.. దశాబ్దాలుగా నివాసం ఉంటున్న చోటే పట్టాలు ఇవ్వాలని కోరారు.. మొదటి విడతగా మూడు వేల మందికి ఇంటి పట్టాలు ఇస్తున్నామన్నారు. అయితే, తాను మొదటిసారి మంగళగిరిలో పోటీచేసి ఓడిపోయా.. మొదటి రోజు బాధపడినా మరుసటి రోజు నుంచి ప్రజల మనసులు గెలవాలని పని చెయ్యడం మొదలు పెట్టానని మంత్రి లోకేష్ వెల్లడించారు. 2024లో నన్ను గెలిపించాలని కోరా.. ఎవరూ ఊహించని విధంగా రికార్డు మెజారిటీతో నన్ను గెలిపించారు అని మంత్రి నారా లోకేష్ తెలిపారు. స్వచ్ఛ మంగళగిరి పేరుతో దేశంలో ఈ నియోజకవర్గాన్ని నెంబర్ వన్ గా తయారు చేయాలని పని చేస్తున్నాను.. మంగళగిరి లక్ష్మీనరసింహ స్వామి ఆలయాన్ని అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. మంగళగిరిలో అత్యంత ఆధునిక వసతులతో వంద పడకల ఆసుపత్రి నిర్మిస్తాం.. ప్రభుత్వ నిధులతో పాటు దాతల సహకారంతో అభివృద్ధి పనులు చేపడతానని అన్నారు. మంగళగిరి చేనేతలు, స్వర్ణకారుల కోసం ప్రత్యేక నిర్మాణాలు చేపడతామని నారా లోకేష్ పేర్కొన్నారు. రాష్ట్రంలో జేసీబీ పాలన పోయి పేదలకు పట్టాలిచ్చే ప్రభుత్వం వచ్చిందని మంత్రి నారా లోకేష్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కూటమి ప్రభుత్వం ఏర్పడిన 10నెలల్లో మంగళగిరిలో తొలి పట్టాకు శ్రీకారం చుట్టామన్నారు. లోకేష్ గెలిస్తే మంగళగిరిలో ఉన్న ఇళ్లు పీకేస్తారంటూ చేసిన అసత్య ప్రచారం నోర్లు 10 నెలల్లో మూయించామని తెలిపారు. మూడు దశల్లో అన్ని సమస్యలు పరిష్కారం చేసి తీరుతామని స్పష్టం చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా అమలు చేసే కీలక హామీ మంగళగిరి నుంచి ప్రారంభిస్తున్నందుకు సంతోషంగా ఉందన్నారు. తొలిదశలో 3 వేల మందికి మంగళగిరిలోనే ఇళ్ల పట్టాలు, బట్టలు పెట్టి మరీ అందిస్తున్నామన్నారు. అధికారంలో లేనప్పుడే సొంత ఖర్చులతో 26 సంక్షేమ పథకాలు అందచేశామని అన్నారు. స్వచ్ఛ మంగళగిరి పేరిట స్వచ్ఛతలో మంగళగిరి దేశంలో మొదటి స్థానంలో ఉండేలా కృషి చేస్తున్నామన్నారు. ఇటీ-వల మంత్రివర్గంలో ఆమోదం పొందిన 100 పడకల ఆసుపత్రికి త్వరలో శంకుస్థాపన చేస్తామన్నారు. కేంద్ర - రాష్ట్ర ప్రభుత్వాల సాయంతో 50కి పైగా పథకాలు మంగళగిరిలో అమలయ్యేలా చర్యలు చేపట్టామన్నారు. అన్ని రంగాల్లో మంగళగిరిని నెంబర్ 1 స్థానంలో నిలబెట్టేందుకు స్థానిక ఎమ్మెల్యేగా కృషి చేస్తున్నానని తెలిపారు. రెడ్ బుక్ కోసం పోలీసులు పనిచేస్తే తప్పేముందని మంత్రి ప్రశ్నించారు. చట్టవిరుద్ధంగా పని చేసిన వారిని రెడ్ బుక్‌లో చేర్చుతామని నాడు చెప్పా.. ఇప్పుడు పోలీసులు చట్ట ప్రకారం పనిచేస్తున్నారని తెలిపారు. రాష్ట్రంలో రాజారెడ్డి రాజ్యాంగం పోయి తిరిగి అంబేద్కర్ రాజ్యాంగం అమలవుతోందన్నారు. రెడ్ బుక్ దెబ్బకి ఒకరికి గుండెపోటు వస్తే మరొకరు చెయ్యి విరకొట్టుకున్నారంటూ వ్యాఖ్యలు చేశారు. వైసీపీ కుట్రల పట్ల ప్రభుత్వంతో ప్రజలూ అప్రమత్తంగా ఉండాలన్నారు. కుల, మత ప్రాంత విద్వేషాలు రెచ్చగొట్టడంలో వైసీపీ నేతలు ఆరితేరారని మండిపడ్డారు. అందుకే ఫాస్టర్ ప్రవీణ్ మరణం దర్యాప్తుపై ఆయన కుటుంబసభ్యులు విశ్వాసం వ్యక్తం చేస్తున్నా, వైసీపీ రాజకీయ లబ్ధి పొందాలని చూస్తోందన్నారు. రానున్న రోజుల్లో మరిన్ని కుట్రలకు ఆ పార్టీ వెనుకాడదన్నారు. సొంత తల్లి, చెల్లికి సమాధానం చెప్పుకోలేని జగన్ ఇక ప్రజలకు ఏం చెప్తారని ప్రశ్నించారు. విజనరీ, పిజనరీకి తేడా ప్రజలు గమనిస్తున్నారన్నారు. విజనరీ భవిష్యత్తు తరాలు గురించి ఆలోచించి ఇప్పటి నుంచే కార్యాచరణ రూపొందిస్తారన్నారు. నాడు కంప్యూటర్‌లు అన్నం పెడతాయా అని విమర్శించిన వాళ్ళు ఉన్నారని అన్నారు. 90వ దశకంలో చంద్రబాబు ఏం చేశారో ఇప్పుడు చాలా మంది సమీక్షిస్తున్నారన్నారు. పీజనరీ చూపు ఎప్పుడు జైలు వైపు, విధ్వంసం వైపే ఉంటు-ంది కాబట్టి పీ4 ఫలాలు తెలియవంటూ మంత్రి లోకేష్ వ్యాఖ్యలు చేశారు. కాగా.. మంగళగిరిలో దశాబ్ధాల సమస్యకు 10 నెలల్లో పరిష్కారం చూపారు మంత్రి లోకేష్. మొదటి విడతలో ప్రభుత్వ స్థలాల్లో నివసిస్తున్న 3 వేలమందికి శాశ్వత పట్టాలు అందజేయనున్నారు. స్వయంగా లబ్ధిదారుల నివాసానికి వెళ్లి పట్టా అందచేసేలా లోకేష్ ప్రణాళికలు రూపొందించారు. 12వ తేదీ వరకు నియోజకవర్గంలో మన ఇల్లు - మన లోకేష్ కార్యక్రమాన్ని మంత్రి లోకేష్ స్వయంగా చేపట్టనున్నారు.

## వైకాపా కుటిల రాజకీయాలపై అప్రమత్తంగా ఉండాలి



సోర్సింగ్ నియామకాలను సక్రమ పద్ధతికి తీసుకొద్దామని తెలిపారు. స్వర్ణ గ్రామం పేరుతో ఉన్నతాధికారులు పల్లె నిద్ర చేయాలి అని సీఎం ఆదేశించారు. ఉన్నతాధికారులు 3 రోజులు, 2 రాత్రులు పల్లెనిద్ర చేయాలని నిర్ణయించారు. ఈ కార్యక్రమానికి పల్లెనిద్ర, పల్లె వెలుగు, స్వర్ణ గ్రామం పేర్లు పరిశీలన చేయాలన్నారు. ఇరుగుపొరుగు రాష్ట్రాలతో పోలిస్తే ఏపీ ఇచ్చే సంక్షేమ పథకాలు నాలుగు రెట్లు అధికమని చెప్పుకొచ్చారు. ఇంత చేసి సరైన ప్రచారం చేసుకోలేక పోతున్నాం అని కేబినెట్ అనంతరం సీఎం అన్నట్లు- తెలుస్తోంది. కేంద్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న కర్మయోగి-ట్రైనింగ్ ప్రోగ్రామ్‌పై కేబినెట్‌లో చర్చించారు. విజన్ 2047పైన మంత్రులతో చర్చించారు. శాఖలకు స్వయంప్రతిపత్తి కల్పించే దిశగా ఆప్కాస్‌ను ఎలా వినియోగించాలి, ఆప్కాస్ పైన మంత్రివర్గ ఉప సంఘం ఏర్పాటు- చేసే యోచనపై క్యాబినెట్‌లో సుదీర్ఘంగా చర్చించినట్లు- తెలుస్తోంది. ఋషికొండ ప్యాలెస్‌ను వినియోగంలోకి ఎలా తీసుకురావాలి అనే అంశంపై చర్చించాలని తెలిపారు. మంత్రులు, ప్రజా ప్రతినిధులు ఋషికొండ ప్యాలెస్‌ను సందర్శించి అభిప్రాయలు చెప్పాలని మంత్రులతో ముఖ్యమంత్రి అన్నారు.

## 400 ఎకరాల్లో చెట్ల నరికివేతపై స్టే



సమాజానికి హరీశ్‌రావు అభినందనలు తెలిపారు. కంచ గచ్చిబౌలి భూముల విషయంలో హైకోర్టు రిజిస్ట్రార్ మధ్యంతర నివేదికను సుప్రీంకోర్టుకు పంపింది. ఈ నివేదికను పరిశీలించిన అనంతరం కోర్టు ఉత్తర్వులు జారీ చేసింది. ప్రభుత్వ చర్యలు అన్నీ నిలిపివేయాలంటూ కోర్టు ఆదేశాలు జారీ చేసింది. రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిని ప్రతివాదిగా కోర్టు చేర్చింది. అత్యవసరంగా కార్యకలాపాలు చేపట్టాల్సిన అవసరం ఏంటని సుప్రీంకోర్టు ప్రశ్నించింది. చట్టాన్ని చేతుల్లోకి ఎలా తీసుకుంటారని జస్టిస్ గవాయ్ ప్రశ్నించారు. తమ ప్రశ్నలకు సీఎస్ సమాధానం చెప్పాలని కోర్టు ఆదేశించింది. ఇది చాలా తీవ్రమైన అంశం అని జస్టిస్ గవాయ్ ధర్మాసనం పేర్కొంది. అఫిడవిట్ దాఖలు చేయాలని కోర్టు రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆదేశించింది. ఈ నెల 16న తదుపరి విచారణ చేపట్టనుంది.

## శోభాయాత్రను శాంతియుతంగా జరుపుకోవాలి

హైదరాబాద్: శ్రీరామనవమి సందర్భంగా 6వ తేదీన నిర్వహించే శోభాయాత్రను శాంతియుతంగా, సంతోషంగా జరుపుకోవాలని హైదరాబాద్ పోలీస్ కమిషనర్ సీవీ ఆనంద్ తెలిపారు. గురువారం శ్రీరామ శోభాయాత్ర కో ఆర్డినేషన్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కో ఆర్డినేషన్ కమిటీకి సీపీ సీవీ ఆనంద్ కీలక సూచనలు జారీ చేశారు. తారాం భాగ్ నుంచి శ్రీరామనవమి శోభాయాత్ర ప్రారంభం అవుతుందని అన్నారు. మధ్యాహ్నం ఒంటి గంటకు శోభాయాత్ర ప్రారంభం అయ్యేలా నిర్వహకులు చూడాలని సూచించారు. శోభాయాత్రలో పెద్దపెద్ద డీజే శబ్దాలు లేకుండా నిర్వాహకులు జాగ్రత్తలు తీసుకోవాలని సీపీ సీవీ ఆనంద్ సూచించారు. శోభాయాత్రలో పాటలు వేరే వర్గాలను కించ పరిచేలా ఉండకూడదని సీపీ సీవీ ఆనంద్ చెప్పారు. శోభాయాత్రలో ఇబ్బంది లేకుండా రోడ్డుకు ఇరువైపులా వేదికలు ఏర్పాటు చేసుకోవాలని అన్నారు. జాయింట్ కంట్రోల్ రూమ్ ఐసీసీసీలో ఏర్పాటు చేసి శోభాయాత్ర తీరును పర్యవేక్షిస్తామని చెప్పారు. శోభాయాత్ర దారులు చిన్నగా ఉంటాయని.. భారీ టస్కర్ వాహనాలు వెళ్లే అవకాశం ఉండదని సీపీ సీవీ ఆనంద్ స్పష్టం చేశారు. అందుకే టస్కర్ వాహనంతో ముందు ట్రయల్స్ నిర్వహించాలని సూచించారు. విగ్రహాల ఎత్తు కూడా చిన్నగా ఉండేలా చూసుకోవాలని సలహా ఇచ్చారు. డ్రోన్స్ ఎగుర వేయాలి అంటే ముందుగా తమకు సమాచారం ఇవ్వాలని అన్నారు. డీజే సౌండ్‌తో అనర్థాలు ఎక్కువగా జరుగుతున్నాయని.. శోభాయాత్రలో డీజే సౌండ్స్ తక్కువగా ఉండేలా చూడాలని అన్నారు. 24 గంటలు కరెంట్, బ్యాక్ అప్ కోసం జనరేటర్‌లు ఏర్పాటు చేస్తామని అన్నారు.

## రాజ్యసభకు చేరిన వక్ఫ్ సవరణ బిల్లు



**న్యూఢిల్లీ:** సుదీర్ఘ చర్చ తర్వాత లోక్‌సభలో ఆమోదం పొందిన వక్ఫ్ సవరణ బిల్లును కేంద్ర మంత్రి కిరణ్ రిజిజు గురువారం ఎగువసభలో ప్రవేశపెట్టారు. అనంతరం దీనిపై చర్చ ప్రారంభించారు. ఈ బిల్లుపై బుధవారం లోక్‌సభలో 14 గంటలకు పైగా చర్చ జరిగింది. విపక్షాల ఆరోపణలు, అధికారపక్షం కౌంటర్లతో సభ వాడీవేడిగా సాగింది. అనంతరం ఓటింగ్ పక్రియ నిర్వహించగా. బిల్లుకు అనుకూలంగా 288 మంది, వ్యతిరేకంగా 232 మంది సభ్యులు ఓటు వేశారు. 56 ఓట్ల తేడాతో ప్రతిపక్షాల అభ్యంతరాలు వీగిపోయాయి. రాజ్యసభలోనూ దీనిపై చర్చ కోసం 8 గంటలు కేటాయించారు. అవసరమైతే సమయాన్ని పెంచనున్నారు. అనంతరం ఓటింగ్ చేపడతారు. ఎగువ సభలోనూ అధికార ఎన్డీయేకు స్వల్ప ఆధిక్యం ఉండటంతో బిల్లు గట్టెక్కడం లాంఛనమే అనే అభిప్రాయాలు వినిపిస్తున్నాయి. ఉభయ సభల్లో ఆమోదం పొందిన అనంతరం రాష్ట్రపతి సంతకంతో ఇది చట్టంగా మారనుంది.

లోక్‌సభలో వక్ఫ్ సవరణ బిల్లు ఆమోదం పొందడంపై కాంగ్రెస్ అగ్ర నాయకురాలు సోనియాగాంధీ తీవ్రంగా స్పందించారు. రాజ్యాంగంపై నిస్సిగ్గుగా దాడి జరిగిందని అభిప్రాయపడ్డారు. గురువారం రాజ్యసభలోకి వెళ్లే ముందు సోనియాగాంధీ మీడియాతో మాట్లాడారు. సమాజంలో శాశ్వత విభజనను తీసుకొచ్చేందుకు బీజేపీ ప్రయత్నిస్తోందని.. అందులో భాగంగానే వక్ఫ్ బిల్లును ఆమోదించినట్లు-గా వ్యాఖ్యానించారు. దిగువ సభలో బిల్లును బుల్డోజర్ చేశారని చెప్పారు. అలాగే వన్ నేషన్ వన్ ఎలక్షన్ బిల్లును కూడా రాజ్యాంగాన్ని అపహాస్యం చేసేందుకే సభలోకి తీసుకొస్తున్నారని సోనియాగాంధీ ధ్వజమెత్తారు. మోడీ నిర్ణయాలు కారణంగా దేశం అగాధంలోకి నెట్టబడుతోందని.. ఈ నిర్ణయాలను తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. రాజ్యాంగం కాగితంపైనే ఉంటుంది.. అందుకే దాన్ని బుల్డోజర్ చేయడమే బీజేపీ లక్ష్యమని పేర్కొన్నారు. న్యాయం కోసం ఎంపీలంతా కలిసి పోరాడాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడ్డారు. ఇక పార్లమెంట్ ఉభయ సభల్లో ప్రతిపక్షాలకు మాట్లాడే అవకాశమే ఇవ్వడం లేదని.. తరచుగా గందరగోళం సృష్టిస్తున్నారని ఆరోపించారు. వక్ఫ్ సవరణ బిల్లుకు లోక్‌సభలో ఆమోదం లభించింది. బుధవారం బిల్లుపై పార్లమెంట్‌లో వాడీవేడీగా చర్చ జరిగింది. దాదాపు 12 గంటల పాటు- అధికార-ప్రతిపక్ష సభ్యులు ప్రసంగించారు. అర్ధరాత్రి దాటిన తర్వాత బిల్లు ఆమోదం కోసం లోక్‌సభ స్పీకర్ ఓంబిర్లా ఓటింగ్ నిర్వహించారు. బిల్లుకు అనుకూలంగా ఓటింగ్ పడడంతో ఆమోదం పొందింది. బిల్లుకు అనుకూలంగా 282 మంది ఓటు- వేయగా.. 232 మంది సభ్యులు బిల్లును వ్యతిరేకించారు. ఇక గురువారం ఈ బిల్లు రాజ్యసభకు రానుంది. ఇక్కడ కూడా దాదాపు 8 గంటల పాటు-చర్చ జరగనుంది. వక్ఫ్ పాలకవర్గాల్లో మరింత పారదర్శకత, జవాబుదారీతనం పెంచుతూ పాలనలో మహిళల భాగస్వామ్యం తప్పనిసరి చేసేలా ఈ కొత్త బిల్లును కేంద్రం తీసుకొచ్చింది. ఈమేరకు 1995 నాటి వక్ఫ్ చట్టంలో దాదాపు 40 సవరణలు చోటుచేసుకోనున్నాయి. ముస్లిం సమాజం నుంచి వస్తున్న డిమాండ్ల మేరకే ఈ మార్పులు చేస్తున్నట్లుప్రభుత్వ వర్గాలు చెప్పాయి. ఈ బిల్లును గతేడాది ఆగస్టులోనే కేంద్రం లోక్‌సభలో ప్రవేశపెట్టింది. అప్పుడు దీనిపై విపక్షాల నుంచి పెద్దఎత్తున వ్యతిరేకత రావడంతో దీనిని సంయుక్త పార్లమెంటరీ కమిటీ- (జేపీసీ) పరిశీలనకు పంపింది. ఈ కమిటీ పలు ప్రతిపాదనలతో బిల్లుకు ఆమోదం తెలిపింది.

## హైకోర్టులోనూ కొనసాగిన విచారణ




ఉన్న 400 ఎకరాల్లోని చెట్లను నరికి వేస్తున్నారని.. అడ్డుకోవాలంటూ సుప్రీంకోర్టులోనూ పిటిషన్ దాఖలైంది. పిటిషన్‌పై అత్యవసర విచారణ చేపట్టాలని పిటిషనర్ తరపు న్యాయవాదులు సుప్రీంకోర్టును కోరారు. ప్రభుత్వం పనులు చేపడుతున్న స్థలాన్ని సందర్శించి నివేదిక ఇవ్వాలని హైకోర్టు రిజిస్ట్రార్‌ను సర్వోన్నత న్యాయస్థానం ఆదేశించింది. అప్పటి వరకు చెట్లను నరికివేయొద్దని ప్రభుత్వాన్ని ఆదేశించింది. ఈ విషయంపై ప్రభుత్వం తరఫున సీనియర్ న్యాయవాది అభిషేక్ మను సింఘ్వి వాదనలు వినిపించారు.

దీనిపై హైకోర్టులో విచారణ జరుగుతోందని సుప్రీంకోర్టుకు తెలుపగా.. హైకోర్టులో జరిగే విచారణపై తాము ఎలాంటి స్టే ఇవ్వడం లేదని జస్టిస్ బీర్ గవాయ్ స్పష్టం చేశారు.

# రాజకీయ 'లెజెండ్స్'...!?

ఇటీవల కాలంలో 'ఆంధ్రప్రదేశ్' ముఖ్యమంత్రి 'నారా చంద్రబాబునాయుడు', మాజీ ఉపరాష్ట్రపతి 'ఎం.వెంకయ్యనాయుడు' పలు సభల్లో కలిసి పాల్గొంటున్నారు. వాళ్లిద్దరూ పాల్గొన్న సభల్లో వారి అనుభవాలు, రాజకీయ చరిత్ర, అనుభవించిన పదవులు గురించి చెబుతుంటే రాజకీయాలపై ఆసక్తి ఉన్నవారికి ఎనలేని ఆసక్తిని కల్గిస్తున్నాయి. మొన్నటి సార్వత్రిక ఎన్నికలకు ముందు దాకా..వీరిద్దరూ పెద్దగా కలిసి ఏ సభలోనూ పాల్గొనలేదు. అయితే రాష్ట్రంలో 'కూటమి ప్రభుత్వం' అధికారంలోకి వచ్చిన తరువాత మాత్రం వీళ్లు తరుచూ కలుసుకుంటు న్నారు. దీంతో వీరి కలయిక, వీరి సమావేశాలపై, వారు చేసే వ్యాఖ్యలపై ఆసక్తి నెలకొంటుంది. పలు సభల్లో మాజీ రాష్ట్రపతి 'వెంకయ్య నాయుడు' ముఖ్యమంత్రి 'చంద్రబాబు'ను ఉద్దేశించి చేసే వ్యాఖ్యలు, దానికి చంద్రబాబు స్పందించే తీరు చూసిన వాళ్లు వీరిద్దరూ అన్నదమ్ములా...? లేక స్నేహితులా అంటూ ఆరాలు తీస్తున్నారు. ఇప్పటి తరం వారికి వీరి గురించి పెద్దగా తెలియదు. అయితే..ఉమ్మడి రాష్ట్రంలో వీరిద్దరూ వేర్వేరు పార్టీల తరుపున ఒకేసారి రాజకీయాల్లోకి వచ్చారు. అయితే ఇద్దరూ ఒకే సామాజికవర్గానికి చెందిన వారు కావడం విశేషం. అయితే..వీరిలో ఒకరు 'నెల్లూరు' నుంచి మరొకరు 'చిత్తూరు' జిల్లా నుంచి రాజకీయప్రస్థానం ప్రారంభించారు. 'వెంకయ్యనాయుడు' 'బిజెపి' తరుపున రాజకీయాలు ప్రారంభించగా, 'చంద్రబాబునాయుడు' 'ఇందిరాకాంగ్రెస్' నుంచి రాజకీయాల్లోకి వచ్చారు. దాదాపు సమ వయస్కులైన వీరు 1978లో అసెంబ్లీలోకి అడుగుపెట్టారు. ఎటువంటి రాజకీయనేపథ్యం లేకుండా కేవలం రాజకీయాలపై ఆసక్తితో..రాజకీయాల్లోకి వచ్చి సుధీర్ఘకాలం రాజకీయాల్లో రాణించారు. వీరిలో 'వెంకయ్యనాయుడు' రాజకీయాల నుంచి రిటైర్ కాగా..'చంద్రబాబు' మాత్రం ఇంకా క్రియాశీలక రాజకీయాల్లోనే ఉన్నారు. తెలుగు రాష్ట్రాల్లో ఇంతటి సుధీర్ఘరాజకీయ జీవితం ఎవరికీ లేదేమో. 1978లో ఇద్దరూ ఎమ్మెల్యేలుగా గెలిచినా..తరువాత రాజకీయంగా ఒడిదుడుకులు ఎదుర్కొన్నారు. 'ఉదయగిరి' నుంచి 'వెంకయ్యనాయుడు' వరుసగా రెండుసార్లు గెలుపొందారు. అయితే..ఆ తరువాత ఆయన ఏ ప్రత్యక్ష ఎన్నికల్లోనూ గెలుపొందలేదు. అయితే..రాజకీయంగా మాత్రం ఆయన కేంద్రస్థాయికి ఎగబాకారు. రెండుసార్లు 'బిజెపి' జాతీయఅధ్యక్షపదవిని నిర్వహించారు. తరువాత 'వాజ్‌పేయి', నరేంద్రమోడీ మంత్రివర్గంలో మంత్రిగా పనిచేశారు. తరువాత ఉపరాష్ట్రపతిగా ఎన్నికయ్యారు. స్వంత రాష్ట్రంలో రాజకీయ పునాది బలంగా లేకపోయినా..ఆయన 'ఢల్లీ' రాజకీయాల్లో తనవంతు పాత్ర పోషించారు. ఇలా..ఏ రాజకీయ నాయకుని జీవితంలో జరిగి ఉండదేమో...? పలుసార్లు వేర్వేరు రాష్ట్రాల నుంచి ఆయన





రాజ్యసభకు ఎంపికయ్యారు. ఎటువంటి రాజకీయనేపథ్యం లేకుండా 'వెంకయ్యనాయుడు' తన వాగ్ధాటితో రాజకీయాల్లో తిరుగులేని స్థానానికి చేరారు. ఒకప్పుడు 'బిజెపి'లోని అగ్రనాయకత్వంలో ఆయనకు నాలుగోస్థానం ఉండేది. అయితే..'మోడీ' కేంద్ర రాజకీయాల్లోకి వచ్చిన తరువాత 'వెంకయ్య'కు గడ్డురోజులు వచ్చాయి. చివరకు ఆయనను పొమ్మనకుండా పొగపెట్టి క్రియాశీలక రాజకీయాల నుంచి నిష్క్రమింపచేశారు. అప్పట్లో ఆయన దీని గురించి చాలా రోజులు మధనపడ్డారు. తనకు రాజకీయాలే పని అని, అవి లేకుండా తనకు రోజులు గడవవని పేర్కొన్నా...'మోడీ'పట్టించుకోకుండా ఆయనను సాగనంపారు. అయితే..ఆయన 'బిజెపి'లో ఉంటూ..'టిడిపి'కి మేలు చేస్తున్నారని ఆయన ప్రత్యర్థులు పదే పదే 'మోడీ'కి చాటీలు చెప్పడం..విభజిత రాష్ట్రానికి మేలు చేయాలని తన శాఖ పరిధిలోని నిధులను కేటాయించడంతో 'మోడీ' అనుమానాలు మరింత పెరిగి ఆయనను బలవంతంగా క్రియాశీలక రాజకీయాల నుంచి వైదొలిగేలా చేసింది. సుధీర్ఘ రాజకీయ జీవితంలో 'వెంకయ్య' ఎటువంటి అవినీతి ఆరోపణలు ఎదుర్కోలేదంటే ఆయన నిజాయితీ ఏమిటో అర్థం చేసుకోవచ్చు. రాజకీయాల నుంచి ఆయన వైదొలిగినా..తన స్వంత ట్రస్టుద్వారా ఆయన ప్రజలకు మేలు చేయడానికే ప్రయత్నిస్తున్నారు. తెలుగుభాష అంటే ఎంతో మమకారం ఉన్న 'వెంకయ్యనాయుడు' ఆ భాష అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తూనే ఉన్నారు.

ఎక్కడో వెనుకబడిన 'చిత్తూరు' జిల్లా నుంచి 'చంద్రబాబునాయుడు' రాజకీయాల్లోకి వచ్చారు. తొలుత 'ఇందిరా కాంగ్రెస్'కు అభ్యర్థులు దొరకని పరిస్థితుల్లో అప్పట్లో చురుగ్గా ఉన్న 'చంద్రబాబు' 'ఇందిరాగాంధీ' దృష్టిని ఆకర్షించి 'చంద్రగిరి' సీటును తెచ్చుకున్నారు. ఆ ఎన్నికల్లో 'ఇందిర' ప్రభంజనం సృష్టించడంతో ఆయన కూడా గెలుపొందారు. గెలిచిన తొలిసారే..ఆయనకు మంత్రి పదవి కూడా దక్కడం..అప్పుడే సినీనటుడు ఎన్టీఆర్ తన కుమార్తెను ఆయనకు ఇచ్చి వివాహం చేయడంతో..ఆయన సుడి తిరిగిపోయింది. సుడితోపాటు కష్టపడేతత్వం ఆయనకు సుధీర్ఘ రాజకీయజీవితాన్ని ఇచ్చింది. 1983లో 'ఎన్టీఆర్' పార్టీని స్థాపించినా..'చంద్రబాబు' మాత్రం 'కాంగ్రెస్' నుంచే పోటీ చేసి ఓడిపోయారు. అయితే..తరువాత తన మామ పార్టీలో చేరిపోయారు. ఇక అక్కడి నుంచి ఆయన వెనుతిరిగి చూడలేదు. 1983లో 'నాదెండ్ల భాస్కర్‌రావు' ఎన్టీఆర్‌ను దించిన వ్యవహారంలో 'చంద్రబాబు' క్రియాశీలకంగా వ్యవహరించారు. అప్పుడే ఆయనకు 'వెంకయ్యనాయుడు'తో అనుబంధం పెరిగింది. అప్పటి నుంచి ఇప్పటి దాకా..వారిద్దరి బంధానికి బీటలు వారలేదు. 'వెంకయ్య' 'బిజెపి'లో ఉన్నా..'బిజెపి'తో 'చంద్రబాబు' కయ్యం పెట్టుకున్నా..వారి మధ్య మాత్రం అగాధాలేమీ రాలేదు. అయితే..2019 ఎన్నికలకు ముందు 'చంద్రబాబు' 'మోడీ'ని వ్యతిరేకించి బయటకు రావద్దని 'వెంకయ్య' 'చంద్రబాబు'కు హితవు పలికారంటారు. తన మాట వినకే'చంద్రబాబు' కష్టాలు కొనితెచ్చుకు న్నారని 'వెంకయ్య' తన సన్నిహితుల వద్ద వ్యాఖ్యానించారంటారు. ఇదెంత నిజమో తెలియదు. అయితే..'మోడీ'తో తగవు 'చంద్రబాబు'కు జీవితంలో ఎప్పుడూ చూడని దెబ్బను రుచిచూపించింది. ఆ సంగతి ఎలా ఉన్నా...రాష్ట్రాభివృద్ధి కోసం ఈ ఇద్దరు నేతలు..ముఖ్యంగా ఉమ్మడి రాష్ట్ర విభజన తరువాత.. అనాధ అయిన 'ఆంధ్రప్రదేశ్' కోసం ఇరువురు పరితపించిపోయారు. రాష్ట్రానికి ప్రత్యేకప్యాకేజీ కావాలని 'వెంకయ్యనాయుడు' అప్పట్లో పార్లమెంట్‌లో పోరాడారు. ఆయన కృషి ఫలితంగానే రాష్ట్రానికి అప్పటి 'కాంగ్రెస్ ప్రభుత్వం' ప్యాకేజీని ప్రకటించింది. అయితే..తరువాత వచ్చిన 'బిజెపి' మాత్రం దానిని పక్కన పెట్టింది. అయితే..కేంద్రమంత్రిగా 'వెంకయ్యనాయుడు' రాష్ట్రాభివృద్ధికోసం తనశాఖ నుంచి నిధులను కేటాయించారు. ఒకవైపు 'వెంకయ్య' మరోవైపు 'చంద్రబాబు'లు కలసి కేంద్రం నుంచి 2014%–%19మధ్య భారీగా నిధులను తెచ్చుకున్నారు. రాష్ట్రంపై ప్రేమతో..వారిద్దరూ అన్నదమ్ముల్లా అప్పట్లో కలసి కృషి చేశారు. అయితే..కాలక్రమంలో 'వెంకయ్య' బలవంతంగా రాజకీయాల నుంచి వైదొలగాల్సివచ్చింది. అయితే..ఇప్పటికీ ఈ ఇద్దరూ రాష్ట్రం కోసం తమకు చేతనైన పనులు చేస్తూనే ఉన్నారు. ఇటీవల ఒక సభలో 'వెంకయ్యనాయుడు' 'చంద్రబాబు'ను ఉద్దేశించి మాట్లాడుతూ..ఆయన అంతా ఒకేసారి చేద్దామనుకుంటారు..అలా చేయలేక చేతులెత్తేసే పరిస్థితి వస్తుందని, అన్నీ ఒకేసారికాకుండా..ప్రాధాన్యతా క్రమంలో చేసుకోవాలని హితవు పలికారు. దీనిపై 'చంద్రబాబు' సానుకూలంగానే స్పందించారు. మొత్తం మీద..ఈ వెటరన్ నాయకులు..ఎప్పుడు కలిసినా..అక్కడ వారిద్దరి గురించి ఆసక్తికరమైన చర్చ సాగుతూనే ఉంటుంది. తెలుగు రాష్ట్రాల్లో ఈ ఇద్దరిని రాజకీయ లెజెండ్స్‌గా చెప్పుకోవచ్చు. ఇక మధ్యతరగతి వ్యవసాయ కుటుంబం నుంచి వచ్చిన ఈ ఇద్దరు నేతలు రాజకీయాల్లో రాణించాలనే వారికి ఆదర్శనేతలవుతారనడంలో ఎటువంటి అతిశయోక్తి లేదు.

# కనిగిరి సర్కిల్ కార్యాలయం మరియు పోలీసు స్టేషన్లను తనిఖీ చేసిన ప్రకాశం జిల్లా ఎస్పీ ఏ ఆర్ దామోదర్



**ఉదయం, కనిగిరి- ప్రతినిధి**

సాధారణ తనిఖీల్లో భాగంగా కనిగిరి డీఎస్పీ కార్యాలయాన్ని తనిఖీ జిల్లా ఎస్పీ గారు తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కార్యాలయ పరిసరాలు, పోలీస్ క్వార్టర్స్,పెండింగ్ కేసుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఎస్సీ ఎస్టీ పోక్సో కేసులు మరియు ఎస్ డి పి ఓ ప్రత్యేక కేసులకు సంబంధించి ధర్యాప్తుకు డిఎస్పీ కి పలు సూచనలు తెలియచేసినారు. ప్రజా ఫిర్యాదుల పిటీషన్లు, డిసిర్బి మరియు డిపిఓ కు సంబంధించిన రిప్లయ్స్ ను త్వరితగతిన పంపించాలని ఆదేశించారు. సబ్ డివిజన్ పరిధిలో నెలకొన్న పరిస్థితులు మరియు శాంతి భద్రతల అంశాలపై కనిగిరి డి.ఎస్పితో క్షుణ్నంగా చర్చించారు. ఎవరైనా శాంతిభద్రతలకు విఘాతం కల్గిస్తే చట్టపరంగా చర్యలు తీసుకోవాలని, అసాంఘిక, చట్ట వ్యతిరేక కార్యకలాపాల నియంత్రణలో కఠినంగా వ్యవహరించాలని ఎస్పీ ఆదేశించారు. సబ్ డివిజన్ ఆఫీసులో పనిచేస్తున్న సిబ్బంది ఏఏ విధులు నిర్వర్తిస్తున్నారో ఆరా తీశారు. విధి నిర్వహణలో వారు ఏవైనా సమస్యలు ఎదుర్కొంటున్నా వెంటనే తన దృష్టికి తీసుకురావాలని ఎస్పీ తెలియచేశారు. కనిగిరి సర్కిల్ కార్యాలయం, కనిగిరి మరియు హనుమంతునిపాడు పోలీస్ స్టేషన్ లను జిల్లా ఎస్పీ సందర్శించారు. పోలీస్ స్టేషన్ల యొక్క పరిసర ప్రాంతాలను, పోలీస్ స్టేషన్ ల నిర్వహిస్తున్న విధానాన్ని పరిశీలించారు. పోలీస్ స్టేషన్ లో నిర్వహిస్తున్న రికార్డ్ లను పరిశీలించి, నమోదైన కేసులను త్వరితగతిన పరిష్కారం అయ్యేలా చూడాలని, కేసుల పరిష్కారంలో జాప్యం వహించే కొలది బాధితులకు సత్వర న్యాయం అందించలేమని దానికి అనుగుణంగా పోలీస్ స్టేషన్ ల యొక్క నిర్వహణ ఉండాలని జిల్లా ఎస్పీ సూచించారు.

పోలీస్ స్టేషన్లో విధులు నిర్వహిస్తున్న సిబ్బంది అందరితో మాట్లాడుతూ అందరి యొక్క ఆరోగ్య పరిస్థితులను గురించి ఆరా తీశారు. వృత్తిపరంగా, ఆరోగ్యవరంగా, కుటుంబ పరంగా ఏమైనా సమస్యలు ఎదుర్కొంటున్నది, మొదలైన విషయాలను వారితో ముఖాముఖి మాట్లాడారు. సిబ్బంది సంక్షేమానికి ఎల్లవేళలా కృషి చేస్తామన్నారు. క్రికెట్ బెట్టింగ్, శక్తి యాప్, మాదకద్రవ్యాలు, సైబర్ నేరాలపై అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని, సీసీ కెమెరాల యొక్క ప్రాముఖ్యత గురించి ప్రజలకు తెలియచేసి సీసీ కెమెరాల ఏర్పాటు చేసుకునే విధంగా అవగాహన కల్పించాలన్నారు.

పోలీసుల పట్ల ప్రజలకు నమ్మకం కలిగించే విధంగా పనిచేయాలని, ఫిర్యాదులపై వేగంగా స్పందించాలని, ముఖ్యంగా పోలీస్ స్టేషన్ పరిధిలో రోడ్డు ప్రమాదాల నివారణకు ముందస్తు చర్యలు తీసుకోవాలని, నేరాల నియంత్రణలో నిరంతరం అప్రమత్తంగా వుండాలన్నారు. కనిగిరిలో ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా తగిన చర్యలు తీసుకోవాలన్నారు. జెడ్పి హై స్కూల్ విద్యార్థులతో జిల్లా ఎస్పీ కొద్దిసేపు ముచ్చటించారు. విద్యార్థులు క్రమశిక్షణగా మెలిగి, బాగా చదువుకోవాలని, వారి కుటుంబసభ్యులు బైక్ మీద వెళ్లేటప్పుడు రహదారి భద్రత నియమాలు పాటిస్తూ తప్పనిసరిగా హెల్మెట్ పెట్టుకొని వెళ్ళమని చెప్పాలని జిల్లా ఎస్పీ సూచించారు.జిల్లా ఎస్పీ మహిళా పోలీస్ లతో మాట్లాడుతూ వారి పరిధిలో ఉన్న ప్రజలతో నిత్యం మమేకం అవుతూ, వారి సమస్యలు తెలుసుకుంటూ వాటి పరిష్కరణలో తమ వంతు పాత్ర పోషించాలని పేర్కొన్నారు. సైబర్ నేరాలు, గుడ్ టచ్ బ్యాట్ టచ్, రోడ్డు భద్రత నియమాలు, క్రికెట్ బెట్టింగ్, శక్తి యాప్ మరియు మాదక ద్రవ్యాల పై ప్రజలకు మరియు విద్యార్థులకు క్షేత్ర స్థాయిలో అవగాహన కల్పించాలని సూచించారు.

కనిగిరి లోని శ్రీ షిరిడి సాయిబాబా మరియు శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానము జిల్లా ఎస్పీ ముందుగా సందర్శించి ప్రత్యేక పూజ కార్యక్రమంలో పాల్గొన్నారు. నూతనంగా నిర్మిస్తున హనుమంతునిపాడు పోలీస్ స్టేషన్ ను ఎస్పీ సందర్శించి, ఇప్పటివరకు పూర్తి అయినా పనులను పరిశీలించి మిగిలిన నిర్మాణ పనులు త్వరితగతిన పూర్తయ్యేలా చూడాలని అధికారులకు సూచించారు. పోలీస్ స్టేషన్ నిర్మాణానికి సంబంధించిన ప్లానింగ్ ను పరిశీలించి, పోలీస్ స్టేషన్ యొక్క నమూనాలో అవసరం మేరకు చేయవలసిన మార్పులను గురించి ఎస్పీ తెలియజేశారు. కనిగిరి లో అంజుమన్ కమిటీ సభ్యులు ,మరియు గ్రానైట్ క్వారీ సభ్యులు కనిగిరిలో నేరాల నియంత్రణకు సిసి కెమెరాలు, డ్రోన్ కెమెరాను అందచేశారు జిల్లా ఎస్పీ వెంట కనిగిరి డిఎస్పీ సాయి ఈశ్వర్ యశ్వంత్, ఎస్ బి ఇన్స్పెక్టర్ రాఘవేంద్ర, కనిగిరి సీఐ ఖాజావలి, కనిగిరి ఎస్సై శ్రీరామ్, హనుమంతునిపాడు ఎస్సై మాధవరావు మరియు సిబ్బంది ఉన్నారు.

**శాంతిభద్రతల పరిరక్షణ, మహిళా సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వాలి: జిల్లా ఎస్పీ నేరాల కట్టడి, రోడ్డు ప్రమాదాల నియంత్రణపై ప్రత్యేక దృష్టి సారించాలి టెక్నాలజీ పై అవగాహన పెంచుకుంటూ వృత్తి నైపుణ్యాన్ని పెంపొందించుకోవాలి**

**ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటూ పోలీస్ శాఖపై మరింత నమ్మకం పెంపొందించేలా ఉత్తమ సేవలు అందించాలి: జిల్లా ఎస్పీ**



# స్థలం పేరుతో ఇబ్బందులకు గురి చేస్తున్న అల్తాఫ్

పేదవారి స్థలాలే ధ్యేయంగా పెట్టుకొని వాటిని కబ్జా చేసి అందులో ఉన్న వారిని భయభ్రాంతులకు గురి చేసి వారిని నానా దుర్భాషలాడుతూ ఎలాగైనా ఆ స్థలంలో పాగా వేయాలని దురుద్దేశంతో ఆ స్థలం కన్ను వేసిన అల్తాఫ్...!!! దళిత కులానికి చెందిన పుష్పావతి నంద్యాల నందమూరి నగర్ లో ప్రభుత్వం 2007లో ప్లాట్ నెంబర్ 1307 ప్లాట్ ఇంటి నంబర్ 193/2 నివాస స్థలం ఇవ్వడం జరిగింది. అప్పటినుండి అదే స్థలమునందు కుటుంబ సమేతంగా నివాసం ఉంటున్నారు..2017 సంవత్సరం మిడుతూరు నివాసి భూస్వామి అయిన అల్తాఫ్ అనే వ్యక్తి నా భర్త లేని సమయంలో మా స్థలం వద్దకు వచ్చి నేను పనిచేసుకొంటూఉండగా ఈ స్థలము నేను కొన్నాను ఈ స్థలం నాది అంటూ మీరు ఎందుకు ఇక్కడ ఉన్నారు అని అడుగగా ఇది మా స్థలము మాకు ప్రభుత్వం కేటాయించిన స్థలం అని నేను ఎదురు చెప్పానని నాకే ఎదురు సమాధానం చెప్తావా అని కులం పేరుతో దూషిస్తూ బూతులు తిడుతూ ఇంట్లోని సామాను బయట వేసేందుకు ప్రయత్నించగా చుట్టూ ఉన్నవారు ఎందుకిలా చేస్తున్నారని ప్రశ్నించగా ఈ స్థలాన్ని నేను కొన్నానని అక్కడున్నవారు మీకేమైనా ఆధారాలు ఉన్నాయని ప్రశ్నించగా అక్కడి నుండి వెళ్ళిపోయాడు..... నా భర్త లారీ డ్రైవర్ గా పనిచేస్తూ జీవనం సాగిస్తున్నాం

నా భర్త లారీ కి వెళ్ళిన సమయం చూసి అల్తాఫ్ మళ్ళీ మా ఇంటి వద్ద ఉన్న ఆడవాళ్లను బెదిరించడం బూతులు తిట్టడం సామాను బయట వేస్తానని ఇష్టానుసారంగా మాట్లాడడం నా భర్త లేని సమయంలో ఇబ్బందులకు గురి చేస్తున్నాడు ఈ స్థలం మాకు జీవనాధారం ఒకవేళ ఈ స్థలాన్ని మాదే అంటున్నా అల్తాఫ్ దళితుల భూములను టార్గెట్ చేస్తూ స్థలాలను కబ్జా చేస్తున్నాడు ఒకవేళ మా స్థలాన్ని కబ్జా చేస్తే మేము కుటుంబ సమేతంగా ఆత్మహత్య చేసుకుని చనిపోతామని స్పష్టం చేస్తూ ఇలాంటి వారిపై చట్టపరమైన చర్యలు తీసుకొని అధికారులు నాకు న్యాయం చేయవలసిందిగా కోరుతున్నాను అంటూ మీడియా వాపోయిన మహిళా...

# ఇంటర్ బోర్డు ఆదేశాలను పాటించని ప్రైవేట్ జూనియర్ కళాశాలలపై చర్యలు తీసుకోవాలి

**బద్వేలు ఉదయం ప్రతినిధి**



రాష్ట్రంలో ఇంటర్ బోర్డు ఆదేశాల ప్రకారం ఏప్రిల్ ఒకటో తేదీ నుండి 24వ తేదీ వరకు ఇంటర్ ద్వితీయ సంవత్సరం విద్యార్థులకు క్లాసులు నిర్వహించాలి. కానీ కడప జిల్లాలో ఉన్న ప్రైవేట్ జూనియర్ కళాశాలలో క్లాసులు నిర్వహించకుండా బోర్డు ఆదేశాలను లెక్కచేయకుండా ఉండడం దారుణమని ప్రైవేట్ టీచర్స్ లెక్చరర్స్ యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు గంటా వెంకటయ్య యాదవ్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్లాసులు నిర్వహిస్తే ప్రైవేట్ లెక్చరర్లకు జీతాలు ఇవ్వాల్సి వస్తుందని క్లాస్ నిర్వహించకుండా ఉండడం దారుణమని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే విద్యాశాఖ అధికారులు స్పందించి క్లాసులు నిర్వహించి ప్రైవేట్ లెక్చరర్ ల కు జీతాలు వచ్చేలా చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో పలువురు టీచర్లు లెక్చరర్లు పాల్గొన్నారు.

# నూతన ఎస్ఐ గా కేశవ్ బాధ్యతలు స్వీకరణ

**నందవరం (ఉదయం న్యూస్)**




మండల కేంద్రమైన నందవరం ఎస్సై బదిలీపై వెళ్లడంతో, నూతన ఎస్సైగా కేశవ్ గురువారం బాధ్యతలు చేపట్టారు. గతంలో ఇక్కడ పనిచేస్తున్న ఎస్సై శ్రీనివాసులు కర్నూల్ డిసిఆర్బి కు బదిలీ కావడంతో, కొత్తపల్లె లో ఎస్సైగా విధులు నిర్వహిస్తూ ఉండిన కేశవ్ ఎస్సైగా బాధ్యతలు చేపట్టినట్టు తెలిపారు. ఈ సందర్భంగా నూతన ఎస్సై కేశవ్ మాట్లాడుతూ %`% లా అండ్ ఆర్డర్ పై ప్రత్యేకంగా నిఘ ఉంచడం జరుగుతుందని, చోరీల నియంత్రణకు, జూదం, పేకాట, కోడి పందాలు తదితరాల నియంత్రణపై ఉక్కుపాదం మోపిన జరుగుతుందని తెలిపారు. నాటు సారా తయారీ, అమ్మకాలు జరగకుండా గట్టి జాగ్రత్తలు వహించడం జరుగుతుందని తెలిపారు. అనంతరం సిబ్బంది సమావేశంలో ఆయన మాట్లాడుతూ పోలీస్ స్టేషన్లో సిబ్బంది తనకు చేదోడు వాదోడుగా ఉండి సహకరించాలని ఆయన కోరారు.

# సన్న బియ్యం పంపిణీ పేదలకు వరం

**ఉదయం న్యూస్ వనపర్తి.**



సన్న బియ్యం పంపిణీ చేసిన వనపర్తి ఎమ్మెల్యే గౌరవ శ్రీ తూడి మేఘారెడ్డి వనపర్తి పట్టణంలో 1,9,20 వ నెంబర్ రేషన్ షాప్ లో సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించిన వనపర్తి ఎమ్మెల్యే గౌరవ శ్రీ తూడి మేఘా రెడ్డిసన్న బియ్యం పథకంలో రాష్ట్రంలో నిరుపేదల కడుపు నింపిన వ్యక్తి తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అని వనపర్తి ఎమ్మెల్యే మేఘా రెడ్డి అన్నారువనపర్తి పట్టణంలో 1, 9 ,20, నెంబర్ ప్రభుత్వ చౌక దుకాణంలో బుధవారం రోజు ఆహార భద్రత కార్డు కలిగిన కుటుంబాలకు వనపర్తి ఎమ్మెల్యే మేఘారెడ్డి సన్న బియ్యం పంపిణీ చేశారుతెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలంగాణలో అధికారంలోకి వచ్చినాక పేదల బతుకులు మారుతుంటే ప్రతిపక్షాలు చూసి తట్టుకోలేకపోతున్నాయని విమర్శించారుపేదల అభివృద్ధికి హస్తం ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని గతంలో ఆహార భద్రత పథకాన్ని ప్రారంభించిన కాంగ్రెస్ ప్రభుత్వం చరిత్రలో నిలిచిపోయే విధంగా పాలన కొనసాగుతుందని తెలిపారుఈ కార్యక్రమంలో ఆర్డిఓ ఎంఆర్ఓ ప్రభుత్వ అధికారులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీ అభిమానులు తదితరులు పాల్గొన్నారు.



# వేసవికి ఉపశమనం నిమ్మరసం

**పెదకూరపాడు, ఏప్రిల్ 3**

వేసవి తాపానికి తాగునీటితోపాటు నిమ్మరసం కూడా ఎంతో ఉపశమనం కలిగిస్తుందని పెద్దకూరపాడు శాసనసభ్యులు భాష్యం ప్రవీణ్ అన్నారు.నియోజకవర్గ కేంద్రమైన పెద్దకూరపాడులో జన చైతన్య సమితి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న తాగునీటి చలివేంద్రం వద్ద బుధవారం గుడిపూడి కాంతారావు రెండవ వర్ధంతిని పురస్కరించుకొని వారి కుటుంబ సభ్యులు ఏర్పాటు చేసిన ఉచిత నిమ్మరసాన్ని ఎమ్మెల్యే ప్రవీణ్ ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రవీణ్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ సేవాభావాన్ని అలవర్చుకోవాలని ఎవరి పరిధిలో వారు తమకున్నంతలో ఇతరులకు సహాయం చేస్తే సంతృప్తిగా ఉంటుందన్నారు. ఈకార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షులు అర్తిమల్ల రమేష్,గ్రామ సర్పంచ్ గుడిపూడి రాజు,మండల టిడిపి నాయకులు మక్కెన సాగర్,ఆర్తిమల్ల శ్రీనివాసరావు, వాసిరెడ్డి అనిల్ కుమార్, నరేష్, జన చైతన్య సమితి వ్యవస్థాపక అధ్యక్షులు దాసరి విజయ్ బెన్నిబాబు,కార్యదర్శి తుల్లూరి సాంబశివరావు,కోఆర్డినేటర్ వెలితోటి అనిల్ కుమార్, కొర్రపాటి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా వెయ్యి మందికి నిమ్మ రసాన్ని నిర్వాహకులు పంపిణీ చేశారు.

# సంపదను సృష్టించడం నాయకుడి లక్షణం..!

## రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖామంత్రి సత్యకుమార్ యాదవ్

## కానపల్లె గ్రామ సచివాలయ నూతన భవన సముదాయాన్ని ప్రారంభించిన మంత్రి, జిల్లా కలెక్టర్, ఎమ్మెల్యేలు

**బద్వేలు ఉదయం ప్రతినిధి**



సంపదను సృష్టించడం నాయకుడి ప్రధాన లక్ష్యం అని, ఉన్నవూరు, సొంత ప్రాంతాన్ని చక్కబెడితే.. రాష్ట్రాన్ని అభివృద్ధి చేసినట్లే అని.. రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖామంత్రి సత్యకుమార్ యాదవ్ అభివర్ణించారు.

ప్రొద్దుటూరు మండలం కానపల్లె గ్రామంలో నూతనంగా నిర్మించిన గ్రామ సచివాలయ భవన సముదాయ ప్రారంభోత్సవానికి రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖామంత్రి సత్యకుమార్ యాదవ్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. కార్యక్రమంలో ముందుగా గ్రామ సచివాలయ భవనానికి జిల్లా కలెక్టర్ డా.శ్రీధర్ చెరుకూరి ప్రారంభోత్సవం చేయగా, భారత్ నిర్మాణ్ సేవా కేంద్రం, గ్రామీణ ఆరోగ్య కేంద్ర భవనాన్ని రాష్ట్ర ప్రభుత్వ విప్, జమ్మలమడుగు ఎమ్మెల్యే ఆదినారాయణ రెడ్డితో కలిసి మంత్రి సత్య కుమార్ యాదవ్ ప్రారంభించారు. అనంతరం రైతు సేవాకేంద్రాన్ని ప్రొద్దుటూరు ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డి చేతుల మీదుగా ప్రారంభోత్సవం చేశారు.

ఈ సచివాలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన సభలో మంత్రి సత్యకుమార్ యాదవ్ మాట్లాడుతూ.. పల్లెసీమల ప్రగతికి గ్రామ సచివాలయాలే ఆయువు పట్టు అని తెలుపుతూ.. సంపదను సృష్టించడం నాయకుడి ప్రధాన లక్ష్యం అన్నారు. అదే నిజాన్ని నమ్మిన దేశ ప్రధాని నరేంద్ర మోడీ.. ప్రపంచంలో 11వ స్థానంలో ఉన్న దేశ ఆర్థిక స్థితిని ప్రస్తుతం 4వ స్థానంలోకి తీసుకురావడం జరిగిందన్నారు. అదే బాటలో నడుస్తున్న రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పి4 విధానం ద్వారా.. రాష్ట్రంలో పేదరిక నిర్మూలన కోసం.. ప్రజలు, ప్రజా ప్రతినిధులు, అధికారులు, పారిశ్రామికవేత్తల సమన్వయ సహకారంతో ముందుకు సాగుతున్నారన్నారు. రాష్ట్రంలో ప్రజల ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి సారించిన రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వ సహకారంతో.. ప్రతి గ్రామ పంచాయతీ పరిధిలో ప్రజల ఇంటి ముంగిటే గ్రామీణ ఆరోగ్య కేంద్రాల ద్వారా అన్ని రకాల విస్తృతమైన వైద్య సేవలు అందుతున్నాయన్నారు. కేంద్ర ఆర్థిక సంఘం సహకారంతో వైద్య రంగంలో రాష్ట్ర ప్రభుత్వం వినూత్నమైన మార్పులను తీసుకొచ్చిందన్నారు. సేవలను మరింత విస్తృతం చేస్తూ.. ప్రజలకు ఆరోగ్య భద్రతను కల్పిస్తోందన్నారు. ప్రొద్దుటూరు నియోజకవర్గాన్ని అన్ని రకాలుగా అభివృద్ధి పరంగా తన వంతు సహకారాన్ని అందించడంలో ఎప్పుడూ ముందుంటామన్నారు.చడంలో

రాష్ట్రంలోనే ప్రతిష్టాత్మకమైన, సంపన్నమైన పట్టణంగా ప్రొద్దుటూరు అభివృద్ధి చెందుతోందన్నారు. అలాంటి ప్రొద్దుటూరు నియోజకవర్గంలో ప్రజలకు అన్ని రకాల ప్రభుత్వ సంక్షేమ పథకాలను సంతృప్తికరంగా అందిస్తోందన్నారు. పేదరిక నిర్మూలనలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పి4 విధానం ద్వారా.. ప్రొద్దుటూరు నియోజకవర్గంలో ఇంకనూ పేదలుగా మిగిలి ఉన్న కుటుంబాలను ఆర్థికంగా బలోపేతం చేయడం కోసం ప్రతి ఒక్క ప్రజాప్రతినిధి, అధికారి, ఆర్థిక సంపన్నులు తమవంతు బాధ్యతను తీసుకోవాలన్నారు. సమాజంలోని ఉన్నత స్థాయి వ్యక్తులు ఎంతో కొంత శక్తి సామర్థ్యాలను అవసరమున్న మేరకు ఇతరులకు అనుసంధానం చేసి పీ 4 విధానాన్ని సఫలీకృతం చేయాలన్నారు. విద్య ఆరోగ్య ఆర్థిక జీవనోపాధిలో వృద్ధి సాధించి పేదరికం నిర్మూలించాలని పేర్కొన్నారు. ప్రభుత్వ పథకాల అమలులో ప్రొద్దుటూరు నియోజకవర్గం ముందంజలో నడుస్తోందని చెప్పడానికి గర్విస్తున్నామన్నారు. అలాగే ప్రభుత్వం అమలు చేస్తున్న అన్ని సంక్షేమ పథకాలను నియోజకవర్గంలో అర్హులైన ప్రతిఒక్కరికి అందేలా గ్రామ సచివాలయ సిబ్బంది క్షేత్ర స్థాయిలో పని చేయాలన్నారు.

జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి మాట్లాడుతూ.రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన గ్రామ సచివాలయాలు రాష్ట్రాభివృద్ధికి ప్రమాణికాలుగా నిలిచాయన్నారు. ప్రతి గ్రామ పంచాయతీ పరిధిలో గ్రామ సచివాలయం, రైతు సేవా కేంద్రం, గ్రామీణ ఆరోగ్య కేంద్రాల ద్వారా ఒకే ప్రాంగణంలో గ్రామీణ ప్రజలకు అన్ని రకాల సేవలను ప్రభుత్వం అందిస్తోందన్నారు. ప్రొద్దుటూరు నియోజకవర్గంలోనే అత్యంత అధునాతన వసతులతో.. ఒకే ప్రాంగణంలో గ్రామ సచివాలయం, రైతు సేవా కేంద్రం, గ్రామీణ ఆరోగ్య కేంద్రాల భవనాలను ప్రభుత్వ నిధులతో నిర్మించి, ప్రస్తుతం ప్రారంభానికి నోచుకోవడం హర్షించదగ్గ విషయం అన్నారు.

ప్రజల వద్దకే పాలనను తీసుకువచ్చే క్రమంలో రాష్ట్ర ప్రభుత్వం అన్ని గ్రామ పంచాయతీల్లో నిర్వహిస్తున్న గ్రామ సచివాలయ భవనాలు ప్రభుత్వ ప్రజా సేవలకు ప్రమాణికాలుగా సచివాలయ భవనాలు నిలిచాయని చెప్పుకోవడం గర్వించదగ్గ విషయం అన్నారు.

# బీసీ భవన్ కార్యాలయంలో నిర్మల్ జిల్లా మహిళ నవ సంఘర్షణ సమితి ఆధ్వర్యంలో రౌండ్ టేబుల్ సమావేశం.

**ఉదయం న్యూస్ వనపర్తినిర్మల్ జిల్లా**



తెలంగాణ రాష్ట్ర నవ సంఘర్షణ సమితి అధ్యక్షుడు అప్క గజేందర్ యాదవ్ అధ్యక్షతన రౌండు టేబుల్ సమావేశం.తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం 42% రిజర్వేషన్లు అమలు చేయాలి.స్థానిక సంస్థలతోపాటు విద్యా ఉద్యోగ రంగాల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలి.కాంగ్రెస్ ప్రభుత్వం తక్షణమే, రిజర్వేషన్లు అమలు చేయిస్తాం.42 శాతం రిజర్వేషన్ అమలు చేయకుండా 9వ షెడ్యూల్ పేరుతో రేవంత్ సర్కార్ కుట్ర చేస్తుంది.త్వరలోనే ఉద్యమ కార్యాచరణ ప్రకటిస్తామన్న వక్తలునిర్మల్ జిల్లా మహిళ నవ సంఘర్షణ సమితి అధ్యక్షుడు, ప్రధాన కార్యదర్శి అందరికీ పదవి బాధ్యతలు ఇవ్వడం జరిగింది ప్రకటించడం జరిగింది.

నిర్మల్ జిల్లా మహిళ నవ సంఘర్షణ సమితి అధ్యక్షురాలు, ప్రధాన కార్యదర్శిలు కార్యవర్గం ప్రకటించడం జరిగింది.నిర్మల్ జిల్లా మహిళ నవ సంఘర్షణ సమితి అధ్యక్షురాలు శ్రీమతి చిలుకూరి కళావతి నియామక పత్రాలు ఇవ్వడం జరిగింది ప్రకటించడం జరిగింది.నిర్మల్ జిల్లా మహిళ నవ సంఘర్షణ సమితి ప్రధాన కార్యదర్శిగా శ్రీమతి ఖమ్మం వనజ నియామక పత్రాలు ఇవ్వడం జరిగింది ప్రకటించడం జరిగిందినిర్మల్ జిల్లా మహిళ నవ సంఘర్షణ సమితి వైస్ ప్రెసిడెంట్ గా శ్రీమతి నాగుల చందన యాదవ్ నియామక పత్రాలు ఇవ్వడం జరిగింది ప్రకటించడం జరిగిందినిర్మల్ జిల్లా మహిళా నవ సంఘర్షణ సమితి కోఆర్డినేటర్ గా శ్రీమతి నగిషెట్టి పూజ నియామక పత్రాలు ఇవ్వడం జరిగింది ప్రకటించడం జరిగింది.నిర్మల్ జిల్లా మహిళ నవ సంఘర్షణ సమితి సహాయ కార్యదర్శి శ్రీమతి మర్త ప్రియాంక గారు నియమక పత్రాలు ఇవ్వడం జరిగింది ప్రకటించడం జరిగిందినిర్మల్ జిల్లా మహిళ నవ సంఘర్షణ సమితి కార్య నిర్వాహక అధ్యక్షురాలు శ్రీమతి సుజాత నియామక పత్రాలు ఇవ్వడం జరిగింది ప్రకటించడం జరిగిందిలినగసేటి అశోక్ నిర్మల్ జిల్లా నవ సంఘర్షణ సమితి ప్రధాన కార్యదర్శిగా పదవినియామకపత్రాలు ఇవ్వడం జరిగిందినిర్మల్ జిల్లా నవ సంఘర్షణ సమితి వైస్ ప్రెసిడెంట్ గా మార్త వినోదకుమార్ నియామక పత్రాలు ఇవ్వడం జరిగింది ప్రకటించడం జరిగిందిలిప్రస్తుత పరిస్థితుల్లో ప్రభుత్వం దిగివచ్చి రిజర్వేషన్ 42% అమలు చేయాలంటే కులాలు సంఘాలు పార్టీలకు అతీతంగా బీసీ వర్గాలని ఏకతాటిపైకి రావాలని తెలంగాణ రాష్ట్ర నవ సంఘర్షణ సమితి అధ్యక్షుడు అప్క గజేందర్ యాదవ్ పిలుపునిచ్చారుఈ కార్యక్రమంలో పాల్గొన్న మహిళలు సంఘాలు కుల సంఘాలు పార్టీల వారీగా బీసీలను చైతన్యం పరిచి ఓటు హక్కు గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం ఉంది అని ఆయన వ్యాఖ్యానించారు మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

# లక్ష్యం మేరకు యువ వికాస రుణాలను సకాలంలో పంపిణీ చేయాలి:

**జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝు**

**రాజన్న సిరిసిల్ల ప్రతినిధి, ఉదయం న్యూస్**



రాజీవ్ యువ వికాసం పై బ్యాంకర్లతో సన్నాహక సమావేశం నిర్వహించిన జిల్లా కలెక్టర్

యువ వికాసం అమలుకు ప్రతి బ్యాంకుకు కేటాయించిన లక్ష్యం మేరకు రుణాలను సకాలంలో పంపిణీ చేయాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝు అన్నారు.గురువారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝు రాజీవ్ యువ వికాసం పై బ్యాంకర్ల తో సన్నాహక సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝు మాట్లాడుతూ. రాజీవ్ యువ వికాసం క్రింద మంజూరు చేసే యూనిట్ లకు మున్సిపాలిటీ, మండలాల పరిధిలో ఉన్న బ్యాంకులకు లక్ష్యాలను నిర్దేశించడం జరుగుతుందని, సబ్సిడీ మంజూరైన యూనిట్ లకు తప్పనిసరిగా బ్యాంకు లింకేజీ రుణాలు పంపిణీ చేసి యూనిట్ గ్రౌండింగ్ లో బ్యాంకులు తమ సహకారం అందించాలని అన్నారు.

రాజీవ్ యువ వికాసం పథకం దరఖాస్తుల పరిశీలన,తుది ఆమోదం సమయంలో బ్యాంకు బ్రాంచ్ మేనేజర్ సైతం హాజరు కావాలని కలెక్టర్ తెలిపారు. స్క్రీనింగ్ కమిటీ సమావేశాల్లో హాజరు కావాలని, మండల స్థాయి అధికారులతో సమన్వయంలో ఉంటూ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఈ పథకం విజయవంతం చేయాలని అన్నారు.

వివిధ కార్పొరేషన్ల ద్వారా నిరుద్యోగ యువతీ యువకులకు 50 వేల నుంచి 4 లక్షల రూపాయల వరకు స్వయం ఉపాధి యూనిట్ల ఏర్పాటు కొరకు రాజీవ్ యువ వికాసం పథకం కింద దరఖాస్తులు స్వీకరిస్తున్నామని ఈ పథకం క్రింద ఓబిఎంఎస్ పోర్టల్ లో దరఖాస్తు చేసుకోవచ్చని కలెక్టర్ తెలిపారు.

గ్రామాలలో రాజీవ్ యువ వికాసం పథకం దరఖాస్తు చేసుకునేందుకు అవసరమైన డాక్యుమెంట్ ల పై విస్తృత ప్రచారం కల్పించాలని అన్నారు. ఆధార్, కుల ధ్రువీకరణ పత్రం, రేషన్ కార్డు లేదా ఆదాయ ధ్రువీకరణ పత్రం గ్రామీణ ప్రాంతాల్లో లక్షన్నర లోపు, పట్టణ ప్రాంతాలలో 2 లక్షల లోపు, మొదలైనవి అవసరమని,నిర్దేశించుకున్న లక్ష్యాలను సరి చూసుకుని దరఖాస్తుల స్క్రూటినీ ప్రణాళిక సిద్ధం చేసుకోవాలని కలెక్టర్ సూచించారు.

ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ కీమ్యా నాయక్, యు.బి.ఐ బ్యాంక్ రీజినల్ హెడ్ అపర్ణ రెడ్డి, ఎస్.బి.ఐ. రీజినల్ మేనేజర్ వెంకటేష్, లీడ్ బ్యాంకు మేనేజర్ మల్లికార్జున్,వివిధ బ్యాంక్ కంట్రోలర్స్ , బ్యాంక్ మేనేజర్లు, తదితరులు పాల్గొన్నారు.

# రేషన్ కార్డు కలిగిన అందరికీ సన్న బియ్యం పంపిణీ సక్రమంగా జరపాలని

**సిద్దిపేట ప్రతినిధి, ఉదయం న్యూస్**



గురువారం కొండపాక మండలంలోని బందారం గ్రామంలో గల చౌక ధరల దుకాణం నంబర్-3815010 నందు సన్నబియం పంపిణీ కార్యక్రమం జిల్లా కలెక్టర్ ప్రారంభించారు.

చౌక ధరల దుకాణం లో 621 రేషన్ కార్డు లబ్ధిదారులు ఉన్నారని ప్రతి నెల 580 మంది రేషన్ కార్డు దారులు తప్పకుండా సరుకులు తీసుకుంటారని, ఈ నెల సన్న బియ్యం 125 క్వింటాల్ వచ్చాయని రేషన్ డీలర్ బైతి స్వామి కలెక్టర్ కి తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సన్న బియ్యం పంపిణీ కార్యక్రమం జిల్లాలో అన్ని రేషన్ షాపు లో రేషన్ కార్డుదారులకు అందజేస్తున్నాము. పంపిణీ వ్యవస్థలో ఎటువంటి పొరపాట్లు జరగకుండా అధికారులు చూసుకోవాలని తప్పనిసరిగా ఈ-పాస్ మెషిన్ లలో అప్లోడ్ చేశాకే బియ్యం పంపిణీ చేయాలని తెలిపారు. రేషన్ కార్డు దారులు ప్రతి ఒక్కరు సరుకులు తీసుకునేలా చర్యలు తీసుకోవాలని రేషన్ డీలర్ కు తెలిపారు అలాగే రిజిస్టర్లు తప్పనిసరిగా మెయింటైన్ చేయాలని సూచించారు. వివిధ ప్రాంతాల్లో నివసిస్తున్న వారు సైతం రేషన్ కార్డు దారులు కలిగిన ప్రతి ఒక్కరు ప్రభుత్వం అందజేస్తున్న 6 కిలోల సన్న బియ్యం తీసుకోవాలని జిల్లా ప్రజలకు పిలుపునిచ్చారు.అనంతరం సన్న బియ్యం పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా సివిల్ సప్లై అధికారి తనూజ, మండల తాసిల్దార్ దిలీప్ కుమార్, గ్రామ ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# వేసవిలో నిమ్మరసం తాగితే వేడి తగ్గుతుంది

**పెదకూరపాడు,ఏప్రిల్ 3**

రోజురోజుకు పెరుగుతున్న ఉష్ణోగ్రత దృష్ట్యా నిమ్మరసం తాగితే వేడి తగ్గుతుందని మధ్యాహ్న సమయంలో ఎండలో తిరగకపోవడమే మంచిదని పెద్దకూరపాడు శాసనసభ్యులు భాష్యం ప్రవీణ్ అన్నారు.నియోజకవర్గ కేంద్రమైన పెద్దకూరపాడులో జన చైతన్య సమితి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న తాగునీటి చలివేంద్రం వద్ద గుడిపూడి కాంతారావు రెండవ వర్ధంతిని పురస్కరించుకొని వారి కుటుంబ సభ్యులు ఏర్పాటు చేసిన ఉచిత నిమ్మరసాన్ని ఎమ్మెల్యే ప్రవీణ్ ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రవీణ్ మాట్లాడుతూ .ఎవరి పరిధిలో వారు తమకున్నంతలో ఇతరులకు సహాయం చేస్తే ఎంతో తృప్తిగా ఉంటుందన్నారు.ఈకార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షులు అర్తిమల్ల రమేష్,గ్రామ సర్పంచ్ గుడిపూడి రాజు,మండల టిడిపి నాయకులు మక్కెన సాగర్,ఆర్తిమల్ల శ్రీనివాసరావు, వాసిరెడ్డి అనిల్ కుమార్, నరేష్,జన చైతన్య సమితి వ్యవస్థాపక అధ్యక్షులు దాసరి విజయ్ బెన్నిబాబు,కార్యదర్శి తుల్లూరి సాంబశివరావు,కోఆర్డినేటర్ వెలితోటి అనిల్ కుమార్, కొర్రపాటి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా వెయ్యి మందికి నిమ్మ రసాన్ని నిర్వాహకులు పంపిణీ చేశారు.

ఉదయం న్యూస్
ఎడిటర్ : సి. శేఖర్ యం



# చెత్త బుట్టలను పంపిణీ చేసిన బొందిమడుగుల సర్పంచ్ చౌడప్ప

**తుగ్గలి: ఉదయం న్యూస్:**



తుగ్గలి మండలం పరిధిలోని గల బొందిమడుగుల గ్రామంలోని పత్తికొండ ఎమ్మెల్యే కెయి శ్యామ్ కుమార్ ఆదేశాల మేరకు బొందిమడుగుల గ్రామ పంచాయతీ ప్రెసిడెంట్ యండ చౌడప్ప నేతృత్వంలో గ్రామ సర్పంచ్ సలహాదారులు ఎస్.ప్రతాప్ యాదవ్ ఆద్వర్యంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి చిన్న వెంకటేష్ సమక్షంలో చెత్త సేకరణ బుట్టలను గ్రామ ప్రజలకు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా సర్పంచ్ సలహాదారులు ఎస్.ప్రతాప్ యాదవ్ మాట్లాడుతూ గ్రామంలోని ప్రజలకు ప్రతి ఇంటికి రెండు బుట్టలు ఇవ్వడం జరిగిందని,ఒక బుట్టలో తడి చెత్తను, మరొక బుట్టలో పొడి చెత్తను వేసి ఉంచితే గ్రామంలోని పారిశుద్ధ్య కార్మికులు గ్రామ ప్రజల ఇంటి దగ్గరకు వచ్చి చెత్తను సేకరిస్తారని వారు తెలియజేశారు.చెత్తను ఎక్కడ పడితే అక్కడ పడవేయకుండ చెత్త బుట్టలను సక్రమంగా వినియోగించుకోవాలని గ్రామ ప్రజలకు సూచించారు.ఈ కార్యక్రమంలో బొందిమడుగుల గ్రామ పారిశుద్ధ్య కార్మికులు రాజ శేఖర్,సామేలు, మద్దిలేటి,గ్రామ ప్రజలు,మహిళలు, యువత తదితరులు పాల్గొన్నారు.

# మంత్రివర్గ విస్తరణలో మరో ట్విస్ట్:

**న్యూఢిల్లీ, ఉదయం న్యూస్**



బీసీలకు మంత్రి పదవులపై చర్చనేతలు మరింత కష్టపడాలి సోనియాగాంధీ దిశానిర్దేశంమంత్రివర్గ విస్తరణ పై సుదీర్ఘ చర్చ ఢిల్లీ పార్లమెంట్‌లో కాంగ్రెస్ అగ్రనేతలు సోనియాగాంధీ, రాహుల్ గాంధీని తెలంగాణ కాంగ్రెస్ నేతల బృందం కలిశారు. జంతర్ మంతర్‌లో బీసీ రిజర్వేషన్ల ధర్నా వివరాలను టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్, మంత్రులు పొన్నం ప్రభాకర్, కొండా సురేఖ, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్, షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, మరో ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య వివరించారు. మంత్రులు, ఎంపీలను సోనియా గాంధీ ఆప్యాయంగా పలకరించారు. ఢిల్లీ పర్యటనలో తెలంగాణ కాంగ్రెస్ నేతల బృందం బిజీగా ఉన్నారు. కాంగ్రెస్ జాతీయ అధ్యక్షులు మల్లికార్జున్ ఖర్గే, కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ చైర్‌పర్సన్ సోనియా గాంధీని కలిశారు. మర్యాదపూర్వకంగా అధిష్టానం పెద్దలను కలిశారు. అధిష్టానం పెద్దలతో తెలంగాణ రాష్ట్రంలోని తాజా రాజకీయ పరిణామాలపై నేతలు చర్చించారు. 2008లో సోనియా గాంధీని కలిశానని పాత జ్ఞాపకాలను ఆది శ్రీనివాస్ గుర్తు చేశారు. బీసీ రిజర్వేషన్ల అంశంపై జంతర్ మంతర్‌లో పాల్గొన్నట్లు సోనియాకు విప్ ఆదిశ్రీనివాస్ వివరించారు. ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పని చేయాలని ఈ సందర్భంగా నేతలకు సోనియా గాంధీ దిశానిర్దేశం చేశారు. తెలంగాణ ప్రజలు ఎప్పుడూ కాంగ్రెస్‌కు వెన్నంటే ఉన్నారని వారికి చేసే మేలు ప్రజలు మరవరని అన్నారు. బీసీ రిజర్వేషన్లు బడుగు బలహీన వర్గాల జీవితాల్లో మార్పులు తెస్తాయని ఉద్ఘాటించారు. నేతలు మరింత కష్టపడాలని అందరికి సంక్షేమ పథకాలు అందించాలని సోనియా గాంధీ సూచించారు. బీసీ రిజర్వేషన్ల అంశంపై పార్లమెంట్‌లో మోదీ ప్రభుత్వంతో బలంగా కొట్లాడుతామని రాహుల్ గాంధీ అన్నారు. కేంద్ర వైఖరిని మీరు ప్రజల్లోకి తీసుకెళ్లాలని రాహుల్ గాంధీ తెలిపారు. సోనియా, రాహుల్ గాంధీ లతో భేటీ అనంతరం టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ మీడియాతో మాట్లాడారు.బీసీలకు మంత్రి పదవులపై చర్చ.బీసీలకు మరో రెండు మంత్రిపదవులు ఇవ్వాలని కోరామని. ఇద్దరికీ ఇచ్చే అవకాశం ఉందని టీపీసీసీ చీఫ్ బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ తెలిపారు. బీసీలకు మంచి చేసిన ఘనత కాంగ్రెస్‌దేనని చెప్పారు.

# ఒక్కటైనా జంటకు మంగళ సూత్రం. ముక్కు పుడక, మెట్లు పెళ్లి కనుక

**కౌతాళం ఉదయం న్యూస్**



:ఒక్కటైనా నూతన దంపతులకు బాధినేహాల్ శివారెడ్డి కుమారులు నాకేష్ రెడ్డి పెళ్లి కనుకా గ మంగళసూత్రం, ముక్కు పుడక, కాలి మెట్లు ను శివ కుమార్ స్వామి అందించారు. వారు మాట్లాడుతు నాకేష్ రెడ్డి ఆదేశాల మేరకు పెళ్లి కుమార్తె మాల మల్లె శ్వరి ,పెళ్లి కుమారుడు ,మాల గిడ్డయ్య నూతన దంపతులకు పెళ్లి కానుకలు అందించారాని తెలిపారు. శివారెడ్డి కుమారులు కు ఒక్కటైనా జంట మరియు కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమం లో కుమారస్వామి. మాల అయ్యప్ప ఉన్నారు.

# నూతన బస్సులను ప్రారంభించిన ఎమ్మెల్యే యరపతినేని

**పిడుగురాళ్ల, ఉదయం న్యూస్, ఏప్రిల్ 03**




:పల్నాడు జిల్లా పిడుగురాళ్ళ పట్టణ ఏపీఎస్ ఆర్టీసీ డిపోలో గురువారం పిడుగురాళ్ళ నుంచి విజయవాడ సర్వీస్ నూతన ఎక్స్ ప్రెస్ బస్సును గురజాల శాసన సభ్యులు యరపతినేని శ్రీనివాసరావు ప్రారంభించారు. అదే విధంగా పిడుగురాళ్ళ నుండి పిన్నెల్లి గ్రామానికి పల్లె వెలుగు సర్వీసును ఎమ్మెల్యే యరపతినేని పునః ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పిడుగురాళ్ళ ఆర్టీసీ డిపో మేనేజర్, టిడిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కేసీఆర్ పై ఉన్న కేసును కొట్టేసిన హైకోర్టు:

**హైదరాబాద్ ప్రతినిధి, ఉదయం న్యూస్**



కేసీఆర్ పై ఉన్న కేసును కొట్టేసిన హైకోర్టు
బిఆర్ఎస్ అధినేత మాజీ సీఎం కేసీఆర్ పై ఉన్న కేసును హైకోర్టు కొట్టేసింది. తెలంగాణ ఉద్యమ సమయంలో కేసీఆర్‌పై రైల్ రోకో కేసు నమోదయింది. ఆ కేసును కొట్టివేయాలని హైకోర్టులో కేసీఆర్ తరఫు న్యాయవాది పిటిషన్ వేశారు. గురువారం విచారణ చేపట్టిన అత్యున్నత న్యాయస్థానం ఉద్యమ కాలంలో పెట్టిన కేసు కావడంతో ఆ కేసును కొట్టేసింది.

# అమీన్‌పూర్ పిల్లల హత్య కేసు తల్లి అరెస్ట్..?

**సంగారెడ్డి ప్రతినిధి, ఉదయం న్యూస్**



అమీన్‌పూర్ పిల్లల హత్య కేసు తల్లి అరెస్ట్సంగారెడ్డి జిల్లా అమీన్‌పూర్‌లో ఇటీవల రజిత అనే మహిళ తన ముగ్గురు పిల్లలకు విషమిచ్చి చంపిన ఘటన రాష్ట్ర వ్యాప్తంగా సంచలనంగా మారిన సంగతి తెలిసిందే. అయితే పోలీసులు ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. దర్యాప్తులో తల్లి రజిత తన ప్రియుడి శివతో కలిసి జీవించ డానికి పిల్లలు అడ్డుగా ఉన్నారని, అన్నంలో విషం పెట్టి చంపినట్లు తెలిసింది దీంతో వారు రజిత, ఆమె ప్రియుడు శివను అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు.

# అన్నమయ్య జిల్లాను కరవు జిల్లాగా ప్రకటించాలి

**రాయచోటి, ఏప్రిల్ 03 (ఉదయం ప్రతినిధి)**



అన్నమయ్య జిల్లాను కరువు జిల్లాగా ప్రకటించి అన్ని విధాలుగా రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని వైఎస్ఆర్సిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడికోట శ్రీకాంత్ రెడ్డి డిమాండ్ చేశారు. రాయచోటిలోని పార్టీ కార్యాలయంలో గురువారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో కూటమి పాలన అవినీతి అక్రమాలు దౌర్జన్యాలను శ్రీకాంత్ రెడ్డి ఎండగట్టారు. రాయచోటి నియోజకవర్గం లోని ఆరు మండలాలుగా ఆరు కరువు మండలాలుగా ప్రకటించి రైతులను కూలీలను ప్రజలను యుద్ధ ప్రాతిపదికను ఆదుకోవాలని డిమాండ్ చేశారు .జగన్ ఐదేళ్లలో పెద్దగా కరవు ఛాయలు కనపడలేదన్నారు. కూటమి ప్రభుత్వ పాలనలో మొదటి ఏడాదిలోనే దారుణమైన కరవు పరిస్థితులు దాపురించాయన్నారు. రైతుల పరిస్థితి దయనీయంగా మారిందని ఆయన ఆవేదన, ఆందోళన వ్యక్తం చేశారు. కొద్దిగా ఉన్న నీటితోనే పెట్టిన పంటలు చేతికి రావడం లేదన్నారు. వచ్చిన పంటలను అమ్ముకునే పరిస్థితి లేదన్నారు. టమోటో పంటకు గిట్టుబాటు ధర లేదన్నారు. రైతుల జీవితాలు కష్టతరంగా మారాయన్నారు. భూగర్భ జలాలు అడుగంటి పోవడం వల్ల బోర్లు ఎండుతున్నాయని అన్నారు. ఫలితంగా గ్రామీణ ప్రాంతాలలో తీవ్ర త్రాగునీటి ఎద్దడి నెలకొందన్నారు.
మామిడి తోటలు నిట్ట నిలువునా ఎండుతున్నాయన్నారు. వేల రూపాయలు పెట్టి ట్యాంకర్ల ద్వారా మామిడి చెట్లుకు నీళ్ల నింపుకోలేని పరిస్థితులు వున్నాయన్నారు. నీళ్ల తోలుకునేందుకు కేంద్ర ప్రభుత్వ ఎన్ ఆర్ ఈ జి ఎస్ పథకం ద్వారా బిల్లులు పొందవచ్చునని, వారాంతానికి బిల్లులు చెల్లించాలని, బిల్లులను రైతులకు అడ్వాన్స్ గా ఇచ్చినా ఇంకా మంచిదేనని ఆయన సూచించారు. మామిడి రైతులపై ప్రభుత్వం మానవతా దృక్పథంతో ఆలోచనలు చేయాలని కోరారు. రైతులకు ఉచిత బోర్లు వేస్తామని కూటమి పెద్దలు చెప్పారన్నారు. గత ప్రభుత్వంలో ఉచిత బోర్లు వేసి వాటికి విద్యుత్ సర్వీసులను కూడా మంచి సంకల్పంతో ఏర్పాటు చేయడం జరిగిందని ఆయన గుర్తు చేశారు.రాష్ట్ర ప్రభుత్వం 51 కరవు మండలాలను ప్రకటించిందన్నారు. ప్రక్కనే ఉన్న వైఎస్ఆర్ జిల్లాలో స్వల్ప కరవు, తీవ్రకరవు ఉన్న మండలాలను ప్రకటించారన్నారు. అన్నమయ్య జిల్లాలో ఒక్క మండలాన్ని కూడా కరవు మండలంగా ప్రకటించక పోవడం ఏంటని ఆయన ప్రశ్నించారు. రాయచోటి నియోజక వర్గంలో 6 మండలాల్లోనూ తీవ్ర కరవు పరిస్థితులు ప్రభుత్వానికి కనపడలేదా అని ప్రశ్నించారు. గతంలో వర్షపాత నివేదికల మూలంగా రాయచోటి నియోజక వర్గంలోని సంబేపల్లె మండలం కరవు మండలాల జాబితాలో రాలేదని, కరవు మండలంగా చేర్చాలని తాము పలుమార్లు ప్రభుత్వాన్ని కోరామని ఆయన గుర్తు చేశారు. అప్పట్లో కొందరు రాద్ధాంతం చేశారన్నారు. ఇప్పుడు ఇక్కడ కరవు లేదు అనుకుంటున్నారా? రైతులు సుఖంగాఉన్నారనుకుంటున్నారా? అని ప్రశ్నించారు. మామిడి చెట్ల పరిస్థితి దారుణంగా ఉంది.. ప్రతి బోరు ఎండిపోయే పరిస్థితులుదాపురించాయన్నారు. రైతులు బంగారాన్ని తాకట్టు పెట్టి బోర్లు వేస్తున్నారు. రైతులు ఇంత దయనీయమైన పరిస్థితులతో ఇబ్బందులు, కష్టాలు పడుతుంటే ఈ ప్రభుత్వానికి జాలి కలగదా అని ఆయన సూటిగా ప్రశ్నించారు. కరవు మండలాలుగా ప్రకటించడంలోనే ఇంత నిర్లక్ష్యంగా ఉంటే రేపు ఇన్స్యూరెన్స్ లు ఏవిధంగా ఇస్తారు? ఏ విధంగా పంటల పరిహారం అందచేస్తారు? అని ఆయన నిలదీశారు. ఆ రోజు రైతులకు భారం లేకుండా జగన్ ప్రభుత్వమే ఇన్స్యూరెన్స్ కు ప్రీమియాన్ని చెల్లించిందన్నారు.ఇన్స్యూరెన్స్ వచ్చేలా చేస్తే మేము ఇంకా బాగా చేస్తామని ఇప్పటి ప్రభుత్వ పెద్దలు హేళనగా మాట్లాడారన్నారు. ఈ ఏడాదికి రైతు భరోసా ఒక్క రూపాయి చెల్లించక పోతిరి? ఏ రకమైన ఇన్స్యూరెన్స్ లకు ప్రీమియం లు కట్టాకపోతిరి? ఇన్స్యూరెన్స్ లు.. ఇన్ పుట్ సబ్సిడీల మాటే లేదు.. కరవు మండలాల ప్రకటన ప్రసక్తే లేకుండా చేశారని ఆయన మండిపడ్డారు. అన్నమయ్య జిల్లాను కరవు జిల్లాగా ప్రకటించాలని, రాయచోటి నియోజక వర్గంలోని 6 మండలాలను తీవ్ర కరవు మండలాలుగా గుర్తించి రైతులను ఆదుకోవాలని శ్రీకాంత్ రెడ్డి ప్రభుత్వానికి విన్నవించారు.సమావేశంలో మాట్లాడుతున్న రాష్ట్ర వైకాపా ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్ రెడ్డి

# క్షయ వ్యాధిగ్రస్తుల గుర్తింపు పరీక్షలు:.

## వైద్యాధికారి ముఖేష్ :

**ఉదయం న్యూస్ శిరివెళ్ల**



శిరివెళ్ళ :- స్థానిక ఆసుపత్రి నందు వైద్యాధికారి ముఖేష్ టీబీ రోగులను గుర్తించే పరీక్షలను ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టీబీ నిర్మూలనలో భాగంగా సై-టీబీ స్కిన్ టెస్ట్ టిబి వ్యాధి గుర్తించడానికి చేసే చర్మ పరీక్ష అని, ఈ పరీక్ష ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు ప్రభుత్వ ఆసుపత్రిలో క్షయ వ్యాధిగ్రస్తులతో కలిసి ఉంటున్న వారికి ఉచితంగా చేస్తామని తెలిపారు. గుప్త టీవీ ఉన్న వ్యక్తులు అనారోగ్యంగా కనిపించరు మరియు టీబీ క్రిములను ఇతరులకు వ్యాప్తి చేయలేరని టీబీ లక్షణాలు కనిపించవని,చికిత్స లేకుంటే గుప్త టీబీ ఎప్పుడైనా క్రియాశీల టీబీ గా మారే అవకాశం ఉంటుందని తెలిపారు.ఈ టెస్ట్ చేసిన తర్వాత ఇంజక్షన్స్ సైట్ ను పెన్ను తో మార్కు చేస్తామని ఇంజెక్ట్ చేయబడిన చోట ఒక నిర్దిష్ట పరిమాణం లో గడ్డ ఉంటే పరీక్ష పాజిటివ్ అని నిర్ధారణ చేస్తారని తెలిపారు అంటే దీని అర్థం చర్మం లో టీబీ క్రిములు ఉండొచ్చని పరీక్ష తర్వాత బ్యాండేజ్ లు కట్టడం లోషన్ వేయడం, పరీక్ష చేసిన ప్రాంతాన్ని గోకటం చేయకూడదని తెలిపారు. సిహెచ్ఓ రామ్మోహన్ రెడ్డి మాట్లాడుతూ పరీక్ష తర్వాత 48 నుండి గంటల నుండి 72 గంటల లోపు వ్యాధి నిర్ధారణ అవుతుందని తెలిపారు.టీబీ రోగులకు సన్నిహితంగా ఉండేవారు (కాంటాక్ట్స్) ఈ పరీక్షలను ఉపయోగించుకోవాలని తెలిపారు.టీబీ కేసులను గుర్తింపు వేగవంతం చేయటం టిబి ద్వారా సోకే మరణాలను తగ్గించడం కొత్త కేసులను నివారించడమే లక్ష్యమని తెలిపారు.ఈ కార్యక్రమంలోపి. హెచ్.ఎన్ సరస్వతి, సూపర్వైజర్ రవికుమార్ ఆరోగ్య సిబ్బంది ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి ఆధ్వర్యంలో అన్ని పనులు అభివృద్ధి చేసుకుందాం.

**ఉదయం న్యూస్ వనపర్తి.**



వనపర్తి పట్టణం 21వ వార్డులో ప్రజల సమస్యలను తెలుసుకుంటున్న 21వ వార్డు నాయకులు టిపిసిసి వనపర్తి అసెంబ్లీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ ద్యారపోగు వెంకటేష్ 21వ వార్డులో ఇంటింటి ప్రచారంలో భాగంగా కాంగ్రెస్ పార్టీ పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లి ప్రజల సమస్యలను తెలుసుకుంటున్న 21 వ వార్డు నాయకులు టీపీసీసీ వనపర్తి అసెంబ్లీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ ద్యారపోగు వెంకటేష్ వార్డు మహిళా అధ్యక్షురాలు గంధం చిట్టెమ్మ ద్యారపోగు లక్ష్మీదేవి గంధం అన్నపూర్ణ ఈరపోగు అంజి.కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన పథకాలు మహిళలకు ఉచిత బస్ సౌకర్యం 10 లక్షల ఆరోగ్య బీమా 200 యూనిట్ల ఉచిత కరెంటు 500 కే గ్యాస్ సిలిండర్ రెండు లక్షల రుణమాఫీ రైతులకు రైతు భరోసా ఆహార భద్రత కార్డు కలిగిన కుటుంబాలకు సన్న బియ్యం పంపిణీ చేయడం జరిగింది కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లి ప్రజల సమస్యలను తెలుసుకుంటున్న 21 వార్డు నాయకులు టీపీసీసీ వనపర్తి అసెంబ్లీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ ద్యారపోగు వెంకటేష్.

# రాహు కేతు దోష పూజలు నిర్వహించుకున్న సినీ నటి పూజ హెగ్డే


**ఉదయం న్యూస్ శ్రీకాళహస్తి ప్రతినిధి ఏప్రిల్ 3**



శ్రీకాళహస్తీశ్వరాలయంలో నిర్వహించే మహిమా నిత్య రాహు కేతు దోష నివారణ పూజలను సినీ నటి పూజ హెగ్డే కుటుంబ సభ్యులతో కలసి ఆలయం కు విచ్చేశారు. గురువారం సహస్ర లింగం వద్ద 5 వేల రూపాయల ప్రత్యేక రాహు కేతు కాల సర్ప దోష నివారణ పూజలు నిర్వహించుకున్నారు వారికి దక్షిణ గోపురం వద్ద ఆలయ అధికారులు స్వాగతం పలికారు తరువాత స్వామి అమ్మవార్ల ఆలయాల్లో అంతరాలయ దర్శనం ఏర్పాటు చేశారు. అనంతరం వేద పండితులచే ప్రత్యేక ఆశీర్వచనం స్వామి అమ్మవార్ల చిత్ర పటం తీర్ధ ప్రసాదాలు ఆలయ అధికారులు అందజేశారు

# ఉపాధి హామీ పథకం ద్వారా లక్షలు పెట్టీ నాటిన పచ్చని మొక్కలు, చెట్లు ఆ మంటల్లో కాలిపోతున్నాయి

**ఉదయం న్యూస్ ఆళ్లగడ్డ**



నిన్న రాత్రి సమయం లో ఆళ్లగడ్డ నుండి ఆర్.పాపంపల్లి రోడ్డు లో ఇలా కొందరు వ్యక్తులు రాత్రి 8.00 అయితే చాలు రోడ్డు పక్కన ఉన్న ఎండిన గడ్డిని అంటించి వెళ్లిపోతున్నారు అలా చేయడం వల్ల రోడ్డు పక్కన ఉన్న ఉపాధి హామీ పథకం ద్వారా లక్షలు పెట్టీ నాటిన పచ్చని మొక్కలు, చెట్లు ఆ మంటల్లో కాలిపోతున్నాయి దయచేసి ఇలాంటి పనులు చేయడం వల్ల పచ్చదనం కోల్పోవడం, వేసవి కాలంలో సేద తీరాలనుకున్నపుడు రోడ్డు పక్కన చెట్లు కాలి బూడిద అవుతున్నాయి రాబోయే రోజుల్లో వర్షాలు లేవు , నీరు లేదు అని అంటారు దానికి కారణం మనం చేస్తున్న పనులే ఇలా చేయడం వల్ల ఆ మంటల్లో చిన్న చిన్న పురుగులు,పాములు, ఎలుకలు చనిపోతున్నాయి అలాగే పంట పొలం లో మట్టి పై పొరల్లో ఉన్న కొన్ని రకాల లవణాలు మనం వేసే పంటలకు మేలు చేసే వాటిని ఇలా ఎండు గడ్డిని, పంటను కాల్చడం ద్వారా మనకే నష్టం దయచేసి పర్యావరణాన్ని కాపాడుకోవడం మన బాధ్యత మీకు వీలైతే మొక్కలు చెట్లు నాటండి అంతేకాని ఇలా ఉన్న వాటిని కాల్చి నష్టం చేయకండి

# ఆటిజం పిల్లల అభివృద్ధిపై ప్రత్యేక కథనం

ఆటిజం (సాధారణ పిల్లలలా లేకపోవడం) %ూణఎణ%, మోటార్ స్కిల్స్ అలశ్యం వంటి సమస్యలు వున్న పిల్లలు %ణ×జ% సెంటర్ ద్వారా సాధారణ జీవితానికి చేరుకోని శారీరక, మానసికంగా అభివృద్ధి చెందుతున్నారు. జిల్లా కలెక్టర్ శ్రీమతి జి రాజకుమారి గురువారం నంద్యాల పట్టణంలోని ప్రభుత్వ సర్వజన వైద్యశాలలో ఆటిజం సెంటర్ ను సందర్శించి పిల్లల ఎదుగుదల గురించి సమీక్షించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ ఆటిజం సంబంధిత వైకల్యాలపై ప్రత్యేక శిక్షణ, సరైన మార్గదర్శకత్వం ఉంటే ఈ పిల్లలు సాధారణ జీవనానికి దగ్గర అయ్యే అవకాశం ఉందని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ఈ దిశగా ప్రత్యేక శిక్షణ కార్యక్రమాలను అమలు చేస్తుందని, ఆటిజం కలిగిన పిల్లలకు స్పీచ్ తెరపి, బిహేవియర్ మోడిఫికేషన్, ఫిజియోథెరపీ వంటి సేవలను అందించేందుకు చర్యలు తీసుకుంటుందని తెలిపారు. %ణ×జ% సెంటర్ ద్వారా శిక్షణ పొందుతూ శారీరిక, మానసికంగా అభివృద్ధి చెందుతున్నారు. ప్రత్యేక శిక్షణ, స్పీచ్ థెరపీ, బిహేవియర్ మోడిఫికేషన్, ఫిజియోథెరపీ వంటి విధానాల ద్వారా వీరు సామాజికంగా మేలిమి మార్పులు సాధించారు. ఈ కేంద్రంలో శిక్షణ పొందిన చాలా మంది పిల్లలు స్కూల్‌కు వెళ్ళే స్థాయికి చేరుకోవడం, స్వతంత్ర జీవన నైపుణ్యాలు మెరుగుపరుచుకోవడం, ఇతరులతో మెలగడం వంటి అనేక అంశాలలో పురోగతి సాధించారు.డిసిఐ (%ణ×జ%) సెంటర్ లో అందిస్తున్న సేవల వల్ల ఈ ప్రత్యేక అవసరాలున్న పిల్లలు విశ్వాసంతో ముందుకు సాగుతున్నారని క్రింద పేర్కొన్న విజయ గాథలు నిరూపిస్తున్నాయి. 1)హర్షాన్ – ఆటిజం పై విజయం
ముందుగా ఉన్న సమస్యలు: ఐ కాంటాక్ట్ లేకపోవడం పేరు పెట్టి పిలిస్తే స్పందించకపోవడం తనలో తాను మాట్లాడుకోవడం, ఎక్కువగా ఏడ్చడంఅభివృద్ధి: ప్రస్తుతం పేరు పిలిస్తే స్పందిస్తున్నాడు కొంతవరకు మాటలు మాట్లాడుతున్నాడు ఇతరులతో కలిసే అలవాటు పెంచుకున్నాడు కొన్ని బాడీ పార్ట్స్ గుర్తించడం, ఇంట్లో చిన్న పనులు చేయడం నేర్చుకున్నాడు2)విహాన్ – స్కూల్ కి వెళ్ళే స్థాయికి చేరిన బాలుడుప్రారంభ సమస్యలు: పదేపదే ఒకే పదాలను పలుకుతుండేవాడు ఇతరులతో కమ్యూనికేషన్ లో సమస్య టాయిలెట్ శుభ్రత అలవాటు లేకపోవడంఅభివృద్ధి: స్కూల్ కి వెళ్ళడం ప్రారంభించాడు అక్షరాలు రాయడం, చిన్న మాటలు మాట్లాడడం నేర్చుకున్నాడు తనే స్వతంత్రంగా బట్టలు మార్చుకోవడం, టాయిలెట్ అలవాటు చేసుకోవడం సాధ్యమైంది.తంజీల్ – %ూణఎణ ఛ% మోటార్ స్కిల్స్ అభివృద్ధిముందుగా ఉన్న సమస్యలు: మోటార్ స్కిల్స్ లో ఆలస్యం టాయిలెట్ కూర్చొని చేయలేకపోవడం ఎక్కువగా ఏడ్చడం, ఇతరులతో కలవకపోవడంఅభివృద్ధి:స్కూల్ కి వెళ్ళడం ప్రారంభించాడుఇతర పిల్లలతో కలిసిపోవడం, అక్షరాలు రాయడం ప్రారంభించాడు స్వతంత్రంగా టాయిలెట్ అలవాటు చేసుకున్నాడు. ఆటిజం పిల్లల అభివృద్ధిపై ప్రత్యేక కథనంవిభిన్న ప్రతిభావంతులకు ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పథకంనంద్యాల జిల్లాలో 3.16 లక్షల మందికి ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు పంపిణీ జరుగుతుందని, ఇందుకు ప్రతి నెలా ?93 కోట్లు వెచ్చిస్తున్నామని కలెక్టర్ తెలిపారు.వృద్ధాప్య, వితంతు పెన్షన్4,000 విభిన్న ప్రతిభావంతులకు పెన్షన్6,000 ??% మెడికల్ పెన్షన్ (డయాలసిస్, మంచం మీద ఉన్నవారు) .

ఉదయం న్యూస్
ఎడిటర్ : సి. శేఖర్ యం



# రైతు సేవా కేంద్ర సిబ్బంది గ్రామాలలో అవగాహన

**ఉదయం న్యూస్ చాగలమర్రి**



ఈ రోజు చాగలమర్రి మండలంలోని చాగలమర్రి 3 వ రైతు సేవా కేంద్రం నందు జిల్లా వ్యవసాయ అధికారి వై.మురళి కృష్ణ గారు మరియు ఆళ్ళగడ్డ సహాయ వ్యవసాయ సంచాలకులు రామ్మోహన్ రెడ్డి గారు, ప్రకృతి వ్యవసాయ విభాగం డి.పి.ఎం నరేంద్రా రెడ్డి గారు స్థానిక మండల వ్యవసాయ అధికారి రంగ నేతాజి గారి ఆద్వర్యంలో మండలంలోని గ్రామ వ్యవసాయ మరియు ఉద్యాన సహాయకులతో సమీక్షా సమావేశం నిర్వహించడం జరిగింది. సమావేశంలో జిల్లా వ్యవసాయ అధికారి గారు మాట్లాడుతూ మండలంలో రైతు విశిష్ట సంఖ్య నమోదు ఇప్పటికి 66 శాతం మాత్రమే పూర్తి అయిందని రైతులకు పూర్తి
అవగాహన కల్పించి రెండు రోజులలో 100 శాతం పూర్తి చేయాలని ఆదేశించారు. రైతు విశిష్ట సంఖ్య వల్ల ప్రభుత్వం నుండి వచ్చే అన్నదాత సుఖీభవ, పి.ఎం.కిసాన్, పంట భీమ, పంట నష్ట పరిహారం వంటి పథకాలు పొందాలంటే తప్పకుండా ప్రతి రైతు తమ పొలం కలిగిన రైతు సేవా కేంద్రమును సంప్రదించి నమోదు చేసుకోవాలని లేనిచో పథకాలు వర్తించవని తెలిపారు. కావున రైతు విశిష్ట సంఖ్య యొక్క ప్రాధాన్యత తెలుసుకొని తప్పక నమోదు చేసుకోవాలని దీనికి సంబంధించి రైతు సేవా కేంద్ర సిబ్బంది గ్రామాలలో అవగాహన కల్పించాలని తెలిపారు.

# పరిటాల రవి హత్యలో జగన్ పాత్ర కూడా ఉంది: పరిటాల సునీత సంచలన ఆరోపణలు




పరిటాల రవి హత్య కేసులో సీబీఐ జగన్ ను కూడా విచారించిందని వెల్లడిప్రశాంతంగా ఉన్న గ్రామాల్లో ఫ్యాక్షన్ చిచ్చుపెట్టొద్దని హితవురాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత ఇవాళ మీడియా సమావేశం ఏర్పాటు చేసి సంచలన ఆరోపణలు చేశారు. తన భర్త పరిటాల రవి హత్యలో జగన్ పాత్ర కూడా ఉందని అన్నారు. పరిటాల రవి హత్య కేసులో సీబీఐ జగన్ ను కూడా విచారించిందని గుర్తు చేశారు. ఇవాళ టీవీ బాంబు గురించి మాట్లాడుతున్న వారు కారు బాంబు గురించి కూడా మాట్లాడాలని వ్యాఖ్యానించారు. రాజశేఖర్ రెడ్డి సీఎంగా ఉన్న సమయంలో 45 మందిని హత్యకు గురయ్యారని ఆరోపించారురాప్తాడులో తోపుదుర్తి సోదరులు ముఠా కక్షలను రెచ్చగొడుతున్నారని సునీత ఆగ్రహం వ్యక్తం చేశారు. ఓబుల్ రెడ్డి, మద్దెలచెరువు సూరి కుటుంబాలను ఫ్యాక్షనిజంలోకి లాగుతున్నారని విమర్శించారు'తోపుదుర్తి సోదరుల మాటలు నమ్మి ఈ కుట్రలో భాగస్వామ్యం కావొద్దని కనుముక్కల ఉమ, గంగుల భానుమతికి విజ్ఞప్తి చేస్తున్నా... ఇప్పటికే మన మూడు కుటుంబాలు ఫ్యాక్షన్ కారణంగా చాలా నష్టపోయాయి. మనం కోలుకోవడానికి చాలా సమయం పట్టింది... ఇప్పుడు మళ్లీ తోపుదుర్తి సోదరులు ఫ్యాక్షన్ ఉచ్చులోకి లాగడానికి ప్రయత్నిస్తున్నారు తోపుదుర్తి సోదరులు ఏం చెప్పినా జగన్ నమ్మేస్తున్నారు... ఐదేళ్లు సీఎంగా పనిచేసిన మీరు నిజానిజాలు తెలుసుకోరా? జగన్ శుక్రవారం నాడు పాపిరెడ్డిపల్లి గ్రామానికి వస్తానంటున్నారు... ఆయనకు శుక్రవారం కలిసొచ్చిందేమో! వచ్చేటప్పుడు జగన్ తన సూట్ కేసులో కాస్త దుస్తులు ఎక్కువగా తెచ్చుకుంటే బాగుంటుంది... లింగమయ్య కుటుంబాన్నే కాదు, మీ పార్టీ వల్ల నష్టపోయిన వారి కుటుంబాలను కూడా పరామర్శించాలి కదా! ప్రశాంతంగా ఉన్న గ్రామాల్లో ఫ్యాక్షన్ చిచ్చు పెట్టవద్దని జగన్ కు స్పష్టం చేస్తున్నా" అంటూ పరిటాల సునీత పేర్కొన్నారు

# తెలంగాణ సినీ లెజెండ్స్ పేరు పై 2025 సినీ అవార్డ్స్ రాష్ట్ర ప్రభుత్వం.

**జై తెలంగాణ ఫిలిం జెఎసి పంజాల జైహింద్ గౌడ్ ఆధ్వర్యంలో ప్రభుత్వానికి కృతజ్ఞతలు.**


**ఉదయం న్యూస్ వనపర్తి**



గద్దర్, పైడి జయరాజ్, కత్తి కాంతారావు పేర్ల మీద రాష్ట్ర ప్రభుత్వం సినీ అవార్డు 2025 ప్రకటించినందుకు అభినందన సభ ఈ రోజు తెలుగు ఫిలిం ఛాంబర్ ఆఫ్ కామర్స్ ప్రొడ్యూసర్ కౌన్సిల్ లో బంజారా హిల్స్ తెలంగాణ లో నిర్వహించారు. ముఖ్య అతిథులుగా పెద్ద పెల్లి %మీూా% వివేక్ , ఉత్తరప్రదేశ్ మాజీ మంత్రి వినోద్ సింగ్ జి, సినీ నటులు మాణిక్ భాయ్ ప్రొడ్యూసర్ రామ్ సత్యనారాయణ, మోహన్ గౌడ్,నిర్మాత డాక్టర్ చింతల మల్లేష్ గౌడ్, రోషం బాలు, పంజాల శ్రవణ్ కుమార్ గౌడ్ జై తెలంగాణ ఫిలిం జేఏసీ జాయింట్ కన్వీనర్ బలగం ఫెమ్ సంజయ్ రేవతి మాజీ సెన్సార్ బోర్డు మెంబర్ నర్సిమా రెడ్డి సురేష్ అఫ్జల్ జి ఇంటర్నేషనల్ హ్యూమన్ రైట్స్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు బాలు నాయక్ శివ కుమార్ కృష్ణ గో పొగని రామ్ నితీష్ బాబు మల్లేష్ గౌడ్ బిజెపి సీనియర్ నాయకులు రామోజీ తదితరులు పాల్గొన్నారు. వివేక్ మాట్లాడుతూ 16 సంవత్సరాల నుండి సినీ లెజెండ్ దాదాసాహెబ్ ఫాల్కే అవార్డు గ్రహీత తెలంగాణ కరీంనగర్ జిల్లా ముద్దుబిడ్డ పైడి జైరాజ్ చరిత్రను వెలుగులోకి తెచ్చి జన్మదిన వేడుకలు తన సొంత ఖర్చులతో నిర్వహిస్తున్న బంజారా జైహింద్ గౌడ్ ప్రభుత్వానికి పైడి జైరాజ్ పేరుమీద సినిమా అవార్డు ప్రకటించాలనే ముఖ్యమైన డిమాండ్ 16 సంవత్సరాల నుండి చేస్తున్నారు. ప్రస్తుత ప్రభుత్వం పైడి జైరాజ్ పేరు మీద సినిమా అవార్డు ప్రకటించడం సంతోషం. కత్తి కాంతారావు గద్దర్ అవార్డ్స్ ప్రకటించడం శుభసూచికం ఇది తెలంగాణకు గర్వ కారణం ఈ సినీ లెజెండ్స్ 2025 అవార్డ్స్. ఫిలిం డెవలప్మెంట్ కార్పొరేషన్ ఛైర్మన్ దిల్ రాజు కి అభినందనలు తెలియజేసిన పంజాల శ్రవణ్ కుమార్ గౌడ్ జై తెలంగాణ ఫిలిం జేఏసీ జాయింట్ కన్వీనర్.

# తపాలా శాఖ సంస్కరణలతో తలబాదుకుంటున్న ప్రజానీకం!

**గుంటూరు, మార్చి 10:**




ఆర్థిక లావాదేవీల్లో ప్రపంచ వ్యాప్తంగా జాతీయ, రాష్ట్ర, ప్రైవేటు బ్యాంకులు ఒకవైపు తీవ్రంగా పోటీ పడుతుండగా.. తపాలా శాఖ ఆధ్వర్యంలో అట్టహాసంగా ప్రారంభించిన బ్యాంకింగ్ సేవలు రోజురోజుకూ కునారిల్లిపోతున్నాయి. సరైన సేవలు అందక గంటల తరబడి వేచి చూస్తున్న ప్రజానీకం ఏంచేయాలో దిక్కుతోచని స్థితిలో 'ఇదేం ఖర్మరా బాబూ'.. అంటూ తలలు బాదుకుంటున్నారు.
తపాలా శాఖలో గత ఆరు మాసాలుగా తీసుకొస్తున్న సంస్కరణలతో అన్ని వర్గాల ప్రజానీకం బేజారెత్తిపోతున్నారు. తపాలా శాఖ కొత్త చట్టం రావడం రావడమే ముందుగా మీడియాపై వేటుపడింది. దేశానికి స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుంచి పత్రికల పోస్టింగ్ కు వున్న రాయితీలు రద్దయ్యాయి. తాజాగా బ్యాంకింగ్ సేవల ఏటీఎం కార్డులు రద్దయ్యాయి. ఈ విషయమై ప్రజల్లో అవగాహనకు ఎక్కడా కనీస ప్రచారం కూడా జరగలేదు. ఇక విచిత్రం ఏమిటంటే, పోస్టాఫీసులకు వెళితే విత్ డ్రాయల్ ఫారం వినియోగించుకోమంటూనే, గంటల తరబడి క్యూలైన్ లో వేచి వున్నాక, అలా కుదరదు.. ఎపుడో తీసుకున్న చెక్ బుక్ తీసుకురండని సిబ్బంది దురుసుగా ఉచిత సలహాలిస్తున్నారు. ఈ రెండు అంశాలపై ప్రతి పోస్టాఫీస్ కౌంటర్ వద్ద కనీసం నోటీసులు అంటించిన దాఖలాలు కూడా లేవు. పోస్టాఫీసులలో సోమవారం నెట్వర్క్ కూడా పనిచేయక వినియోగదారులు, బ్యాంకింగ్ సేవల ఖాతాదారులు నానా అగచాట్లు పడ్డారు. ఆశ్చర్యకరమైన విషయం ఏమిటంటే.. కేంద్ర కమ్యూనికేషన్స్, తపాలా శాఖ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ కార్యాలయానికి కూతవేటు దూరంలోని గుంటూరు బ్రాడీపేట ప్రధాన కార్యాలయంలో సైతం ఇదే తంతు కొనసాగింది. ఈ ఆధునిక తపాలా ఇక్కట్లు చూసి నగరవాసులు నివ్వెరపోతున్నారు.

# వక్ఫ్ నల్ల 'చుట్టాలైన' చంద్రబాబు, పవన్ ను ప్రజాక్షేత్రంలో ఓడిస్తాం

**బద్వేలు ఉదయం ప్రతినిధి**



మత విద్వేష పాలకుడు, ప్రధాని నరేంద్ర మోడీ ప్రభుత్వం పార్లమెంటులో ఆమోదించిన వక్ఫ్ ఆస్తుల 'భక్షణ'చట్టం 2024 కు మద్దతుగా నిలిచి, ఓట్లు వేసిన తెలుగుదేశం పార్టీ అధినేత, సీఎం చంద్రబాబు, జనసేన పార్టీ అధినేత, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ను ప్రజాక్షేత్రంలో ఓడిస్తామని ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శి పటాన్ మహమ్మద్ అలీఖాన్ హెచ్చరించారు.రాజ్యాంగ విరుద్ధమైన ఈ నల్ల చట్టాన్ని బహిష్కరించాలని ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శి పటాన్ మహమ్మద్ అలీ ఖాన్ పిలుపునిచ్చారు. కడపలో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఇది ఆస్తుల రక్షణ చట్టం కాదని కేవలం వాటిని భక్షించేందుకే భారతీయ జనతా పార్టీ, రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్, తెలుగుదేశం పార్టీ, జనసేన పార్టీ లు కుమ్మక్కై ఈ నల్ల చట్టాన్ని తీసుకువచ్చారని విమర్శలు గుప్పించారు. లోక్సభలో మెజార్టీ ద్వారా భారత రాజ్యాంగ విరుద్ధమైన వక్ఫ్ సవరణల చట్టం 2024ను ఆమోదింప చేసుకోవడం కేంద్ర ప్రభుత్వానికి సాధ్యమైనప్పటికీ, దాని అమలు సాధ్యం కాదని సవాలు చేశారు. ఇది పూర్తిగా భారత రాజ్యాంగం వ్యతిరేకమైన నల్ల చట్ట మేనని ఆరోపించారు. దేశంలోని లక్షలాది కోట్ల రూపాయల విలువైన వక్ఫ్ ఆస్తుల ను కబ్జా చేసేందుకే సవరణల పేరుతో వక్ఫ్ చట్టం 1995 ను పూర్తిగా నిర్వీర్యం చేశారని దుయ్యబట్టారు. ముస్లిం మైనార్టీలు దేశవ్యాప్తంగా ముక్తకంఠంతో వ్యతిరేకిస్తున్నప్పటికీ ఎన్డీఏ కూటమిలో ప్రధాన భాగస్వాములైన తెలుగుదేశం పార్టీ, జనసేన పార్టీలు మత విద్వేష పార్టీ అయినా బిజెపి ప్రభుత్వానికి బాసటగా నిలబడాన్ని ఆక్షేపించారు. ఆ పార్టీ అధ్యక్షులు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఈ చట్టానికి అనుకూలంగా ఓటు వేయడాన్ని ఖండించారు. ముస్లిం మైనార్టీలకు తీరని అన్యాయం చేసిన ద్రోహులుగా చంద్రబాబు నాయుడు, పవన్ కళ్యాణ్ చరిత్రలో నిలిచిపోయారని విమర్శించారు. చట్టసభల్లో తమకున్న బలంతో చంద్రబాబు, పవన్ కళ్యాణ్ ముస్లింల ఆగర్భ శత్రువుల వైపు నిలబడ్డారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అయితే ప్రజాక్షేత్రంలో చంద్రబాబు, పవన్ కళ్యాణ్ ను ఓడిస్తామని స్పష్టం చేశారు. ఇండియా కూటమిలోని 22 రాజకీయ పార్టీలతో పాటు గా కాంగ్రెస్ పార్టీ కూడా ఈ నల్ల చట్టాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తోందని తెలిపారు. వెంటనే ఈ చట్టాన్ని బహిష్కరించాలని మరోసారి పిలుపునిచ్చారు. కాంగ్రెస్ పార్టీ ప్రజాస్వామ్య పద్ధతుల్లో ఈ నల్ల చట్టాన్ని వ్యతిరేకిస్తూ ఉద్యమాలు చేస్తుందని హెచ్చరించారు. అనంతరం జిల్లా కాంగ్రెస్ పార్టీ మైనార్టీ విభాగపు అధ్యక్షుడు మయాన రహమతుల్లా ఖాన్ మాట్లాడుతూ ప్రధాని నరేంద్ర మోడీ రూపొందిస్తున్న ఈ నల్ల చట్టానికి తెలుగుదేశం పార్టీ, జనసేన పార్టీలు ఓటు వేయడంతో మైనార్టీలకు ద్రోహం చేశారని ఆరోపించారు. మొదటి నుంచి మైనార్టీల పట్ల శత్రుత్వంతో ఉన్న బిజెపికి మద్దతు తెలిపిన, ఎన్డీఏ కూటమిలోని ఈ రెండు పార్టీలకు ప్రజలు బుద్ధి చెబుతారని హెచ్చరించారు. అనంతరం సిపిఎం నగర కమిటీ కార్యదర్శి రామ్మోహన్ రెడ్డి మాట్లాడుతూ కేంద్రంలోని ఎన్డీఏ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఈ వక్ఫ్ చట్టంలో అనేక లోపాలు ఉన్నాయని ఆరోపించారు. కేవలం జిల్లా కలెక్టర్ కి అధికారాలు కట్టబెట్టి న్యాయస్థానా లకు కూడా వెళ్ళనీకుండా చేయడం దుర్మార్గం అన్నారు. ముస్లిం మైనార్టీల వక్ఫ్ ఆస్తులనుకాజేసేందుకే బిజెపి ప్రభుత్వం ఈ చట్టం తీసుకు వచ్చిందని ఆరోపించారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఈ నల్ల చట్టానికి బాసటగా నిలబడటాన్ని ఖండిస్తున్నామన్నారు. ప్రజాక్షేత్రంలో ఈ నల్ల చట్టం అమలు కాకుండా ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు. తదనంతరం ఆమ్ ఆద్మీ పార్టీ జిల్లా నాయకుడు శ్రీనివాసరావు మాట్లాడుతూ మెజార్టీ ద్వారా చట్టం చేసినప్పటికీ ఇది అమలులో సాధ్యం కాదన్నారు. ముస్లిం మైనార్టీల పట్ల శత్రుభావంతో ఉన్న బిజెపి ఎన్డీఏ కూటమి లకు చంద్రబాబు, పవన్ కళ్యాణ్ వంత పాడటం సరి కాదన్నారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ డివిజన్ ప్రతినిధి హమీద్ , కాంగ్రెస్ పార్టీ మైనార్టీ సెల్ ప్రధాన కార్యదర్శి కమల్ బాషా తదితరులు పాల్గొన్నారు.



# భారీ వర్షాలు జిహెచ్ఎంసి అధికారులకు మంత్రి కీలక ఆదేశాలు:

**హైదరాబాద్ ప్రతినిధి, ఉదయం న్యూస్**

భారీ వర్షాలు జిహెచ్ఎంసి అధికారులకు మంత్రి కీలక ఆదేశాలు తెలంగాణ రాష్ట్రంలో భారీ వర్షాలు కురుస్తున్నాయి. గురువారం కూడా హైదరాబాద్తో పాటు పలు జిల్లాల్లో పిడుగులతో కూడిన వర్షాలు కురిశాయి. దీంతో మంత్రి పొన్నం ప్రభాకర్ స్పందిస్తూ, హైదరాబాద్ జిహెచ్ఎంసి, అధికారులకు కీలక ఆదేశాలు జారీ చేశారు. జిహెచ్ఎంసి, పరిధిలోని ఆరు జోన్లలో అధికారులు అప్రమత్తంగా ఉండాలని, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు.

# కంచ గచ్చిబౌలి స్థల వివాదంపై సుప్రీం కోర్టు తాత్కాలిక బ్రేక్స్..?

**హైదరాబాద్ ప్రతినిధి, ఉదయం న్యూస్**



కంచ గచ్చిబౌలిలోని 400 ఎకరాల భూముల వేలం వివాదంలో కీలక పరిణామం చోటుచేసుకుంది. హైదరాబాద్ సెంట్రల్ యూనివర్శిటీని ఆనుకుని ఉన్న ఈ భూములను వేలం వేయాలనే తెలంగాణ ప్రభుత్వం పై యూనివర్శిటీ విద్యార్థులు, ప్రొఫెసర్లతో పాటు సామాజిక వేత్తలు తీవ్రంగా వ్యతిరేకిస్తున్న సంగతి తెలిసిందే. ఈ వివాదం సుప్రీం కోర్టు వరకు వెళ్లడంతో దేశ అత్యున్నత న్యాయస్థానం స్పందించింది. ఈ భూముల్లో చెట్లు కొట్టేస్తుండటంపై సుప్రీం కోర్టు తాత్కాలిక స్టే విధించింది. ఈ భూముల వివాదంపై పూర్తి నివేదిక అందించాల్సిందిగా తెలంగాణ హై కోర్టును ఆదేశించింది.
గురువారం ఘటన స్థలాన్ని సందర్శించి అక్కడి పరిస్థితిని పరిశీలించాల్సిందిగా సుప్రీం కోర్టు తెలంగాణ హై కోర్టు జుడిషియల్ రిజిస్ట్రార్ కు ఆదేశాలు జారీచేసింది. ఈ పిటిషన్ పై మరోసారి విచారణ చేయనున్నట్లు సుప్రీం కోర్టు స్పష్టంచేసింది. జస్టిస్ బి.ఆర్.గవాయి, ఏ.జి. మసిలతో కూడిన ధర్మాసనం ఈ తాత్కాలిక స్టే ఉత్తర్వులు జారీచేసింది. తదుపరి ఆదేశాలు వెలు వడే వరకు కంచ గచ్చిబౌలి అటవీ ప్రాంతంలో చెట్లు కొట్టడానికి వీల్లేదని చెబుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిని కూడా సుప్రీం కోర్టు ఆదేశించింది. 8 రకాల జీవరాశులకు కంచ గచ్చిబౌలి అటవీ ప్రాంతం ఆవాసంగా ఉందని కోర్టు దృష్టికి వచ్చిందనే విషయాన్ని కూడా ధర్మా సనం ఈ ఆదేశాల్లో పేర్కొంది.

# రేవంత్ రెడ్డి దుందుడుకు చర్యలకు ఇది చెంపపెట్టు లాంటిది: హరీశ్ రావు



**హైదరాబాద్ ప్రతినిధి, ఉదయం న్యూస్**

రేవంత్ రెడ్డి దుందుడుకు చర్యలకు ఇది చెంపపెట్టు లాంటిది హరీశ్ రావుహెచ్ సియు, భూముల్లో చెట్ల నరికివేత పై సుప్రీంకోర్టు స్టే ఇవ్వడం ఆహ్వానించదగ్గ పరిణామమని బిఆర్ఎస్ నేత హరీశ్ రావు అన్నారు. రేవంత్ రెడ్డి దుందుడుకు చర్యలకు ఇది చెంపపెట్టు లాంటిదన్నారు. పార్టీ ఫిరాయింపుల విషయంలో మొట్టికాయలు, హెచ్సీయూ భూముల విషయంలో సుప్రీం అక్షింతలు. అధికారం ఉంది కదా అని ఏది పడితే అది చేస్తామంటే, చట్టం చూస్తూ ఊరుకోదు. ఇది విద్యార్థుల విజయం, పర్యావరణ ప్రేమికుల విజయం సామాజికవేత్తల విజయం అని పేర్కొన్నారు.

# బండెనక బండి కట్టి గులాబీల జెండ పట్టి:

**హైదరాబాద్ ప్రతినిధి, ఉదయం న్యూస్**



రచయిత గాయకుడు మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ రచించి గానం చేసిన బండెనక బండి కట్టి గులాబీల జెండ పట్టి, బీఆర్ఎస్ రజతోత్సవ పాటను పార్టీ అధినేత కేసీఆర్ గురువారం ఎర్రవెల్లి నివాసంలో ఆవిష్కరించారు. నాటి నుండి నేటి వరకు బీఆర్ఎస్ ప్రస్థానాన్ని పేర్కొంటూ రజతోత్సవం సందర్భంగా పాటలు, కళారూపాల్ని రూపొందించాలని ఈ సందర్భంగా పార్టీ అధినేత కేసీఆర్ రసమయికి సూచించారు. కార్యక్రమంలో పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తో పాటు ఉమ్మడి కరీంనగర్, ఆదిలాబాద్ జిల్లాల ఎమ్మెల్యేలు, మాజీ మంత్రులు, మాజీ ఎమ్మెల్యేలు ఇతర నాయకులు పాల్గొన్నారు.

# జిల్లా కేంద్రంలోని ఇస్లామియా కళాశాలలో కొనసాగుతున్న

**సిద్దిపేట ప్రతినిధి, ఉదయం న్యూస్**

గురుకుల ప్రాంగణంలోని తరగతి గదులను భోజనశాలను వంటశాలను డార్మెటరీని తనిఖీ చేశారు. మరియు బాత్రూం టాయిలెట్స్ ని కూడా తనిఖీ చేసి పరిశుభ్రత పట్ల సంతృప్తిని వ్యక్తం చేశారు. పాఠశాలలో కామన్ డైట్ మెనూ పాటించాలని తప్పకుండా పాటించాలని ప్రిన్సిపల్ ను ఆదేశించారు. ఐదవ తరగతి విద్యార్థులతో కాసేపు ముచ్చటించారు. రోజు న్యూస్ పేపర్ చదవాలని తెలిపారు. తరగతి గదిలో ఉపాధ్యాయులను ప్రశ్నలు ఎక్కువగా అడగాలని సూచించారు. రాబోయే పరీక్షలకు విద్యార్థులు తీసుకొనవలసిన తగు జాగ్రత్తలు, సూచనలు ఇచ్చారు.
అనంతరం రంగదాంపల్లి శివారులో గల శ్రీ చైతన్య టెక్నో స్కూల్ ను క్షేత్రస్థాయిలో జిల్లా కలెక్టర్ పరిశీలించారు.
ఇట్టి కార్యక్రమంలో తహసీల్దార్ సలీం, ప్రిన్సిపల్ శ్రీవాణి ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మాచవరం వెలుగు ప్రాజెక్ట్ ఆధ్వర్యంలో



**వి ఓ ఏ, ఎన్యూమరేటర్ లకు శిక్షణా కార్యక్రమం**

**మాచవరం, ఉదయం న్యూస్, ఏప్రిల్ 03 :**

పల్నాడు జిల్లా మాచవరం మండలం లోని మండల సమాఖ్య కార్యాలయంలో ఏర్పాటు చేసిన 2025 – 26 సంవత్సరం నకు సంబంధించి స్వయం సహాయక సంఘాలకు వార్షిక అప్పులు మరియు జీవనోపాదుల ప్రణాళికలు తయారు చేయడం కోసం వి ఓ ఏ లు మరియు ఎన్యూమరేటర్ ల మండల స్థాయి శిక్షణా కార్యక్రమం లో పాల్గొన్న ప్రాజెక్ట్ డైరెక్టర్ ఝాన్సీ రాణి పాల్గొన్నారు. ఈ శిక్షణా కార్యక్రమంలో ప్రాజెక్ట్ డైరెక్టర్ ఝాన్సీరాణి మాట్లాడుతూ, ఎన్యూమరేటర్ లకు యాప్ లో సమాచారం ఎలా చేయాలో అందరికి వివరించటం మరియు ఏమైనా సమస్యలు ఉంటే తెలియజేయమని తెలిపారు. ఈ శిక్షణా కార్యక్రమంలో జిల్లా సమాఖ్య అధ్యక్షురాలు రజనీ, డి పి ఎం హనుమానాయక్, ఎఫ్ పి ఓ జిల్లా యాంకర్ పర్సన్ శివకుమార్, సిసి లు సీతారామయ్య, నాగరాజు, రామారావు లు,ఎల్ సి ఆచారి,అకౌంటెంట్ మరియు ఎన్యూమరేటర్ లు పాల్గొన్నారు.



## స్నేహిత్ @ 89

హైదరాబాద్: భారత యువ టేబుల్ టెన్నిస్ ఆటగాడు ఫిదెల్ స్నేహిత్ టాప్-100లో చోటు దక్కించుకున్నాడు. తాజా ప్రపంచ టీటీ ర్యాంకింగ్స్‌లో అతడు 89వ స్థానంలో నిలిచాడు. ఇటీవల డబ్ల్యూటీటీ స్టార్ కంటెండర్ టోర్నమెంట్లో అదిరే ప్రదర్శన చేసిన స్నేహిత్.. 34 స్థానాలు మెరుగయ్యాడు. టోర్నీ రెండో రౌండ్లో ప్రపంచ 29వ ర్యాంకర్ యుకియా ఉడాను కంగుతినిపించిన స్నేహిత్.. ప్రిక్వార్టర్స్‌లో భారత దిగ్గజ ఆటగాడు ఆచంట శరత్ కమల్‌ను ఓడించాడు. స్నేహిత్ క్వార్టర్స్‌లో పరాజయం పాలయ్యాడు. డబుల్స్‌లో శరత్‌కమల్‌తో జత కట్టి సెమీఫైనల్ వరకు వెళ్లాడు. "టాప్-100 ర్యాంకింగ్స్‌లో చోటు దక్కించుకోవడం చాలా సంతోషంగా అనిపిస్తోంది. ఈ ఏడాది నా తొలి లక్ష్యాన్ని అందుకున్నా. ఇక టాప్-50పై దృష్టి పెడతా" అని స్నేహిత్ తెలిపాడు. భారత్ తరపున స్నేహిత్ కాకుండా మానవ్ థక్కర్ (47వ ర్యాంకు), హర్మీత్ దేశాయ్ (68), మనుష్ షా (73), శరత్ కమల్ (80) టాప్-100లో ఉన్నారు.

## వందన వీడ్కోలు

### రిటైర్మెంట్ ప్రకటించిన స్టార్ హాకీ ప్లేయర్




ఢిల్లీ : భారత మహిళల హాకీ జట్టు క్రీడాకారిణి వందన కటారియా తన 15 ఏండ్ల సుదీర్ఘ కెరీర్‌కు వీడ్కోలు పలికింది. దేశం తరపున 320 మ్యాచ్‌లలో 158 గోల్స్ చేసిన వందన.. భారత మహిళా హాకీ జట్టుకు అత్యధిక మ్యాచ్‌లు ఆడిన ప్లేయర్‌గా గుర్తింపు దక్కించుకుంది. 2009లో సీనియర్ జట్టులోకి వచ్చిన వందన.. 15 ఏండ్ల కెరీర్‌లో భారత్ సాధించిన చరిత్రాత్మక విజయాల్లో కీలకపాత్ర పోషించింది. టోక్యో ఒలింపిక్స్‌లో నాలుగో స్థానంలో నిలిచిన భారత జట్టులో ఆమె సభ్యురాలు. ఆ మెగా టోర్నీలో వందన హ్యాట్రిక్ గోల్స్ చేసి భారత్ తరపున ఒలింపిక్స్‌లో ఈ ఘనత సాధించిన తొలి మహిళా ప్లేయర్‌గా రికార్డులకెక్కింది. ఆటకు వందన చేసిన సేవలకు గాను కేంద్ర ప్రభుత్వం ఆమెకు 2021లో అర్జున, 2022లో పద్మశ్రీ అవార్డులతో సత్కరించింది.

## హెచ్‌సీఏ నష్ట నివారణ

హైదరాబాద్, ఈనాడు: ఐపీఎల్ ఫ్రాంఛైజీ సన్‌రైజర్స్‌తో వివాదం చర్చనీయాంశంగా మారిన నేపథ్యంలో హైదరాబాద్ క్రికెట్ సంఘం (హెచ్‌సీఏ) నష్ట నివారణ చర్యలకు దిగింది. ఉచిత పాస్‌లు కేటాయింపు, ఇతర అంశాలపై సన్‌రైజర్స్ ప్రతినిధులతో హెచ్‌సీఏ కార్యదర్శి ఆర్.దేవరాజ్ మంగళవారం సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా బీసీసీఐ, హెచ్‌సీఏ, సన్‌రైజర్స్ మధ్య ఉన్న త్రిముఖ ఒప్పందాన్ని కచ్చితంగా పాటించాలని, ముందు నుంచి అనుసరిస్తున్నట్లే స్టేడియం సామర్థ్యంలో పది శాతం పాస్‌లను హెచ్‌సీఏకు కేటాయించాలని తీర్మానం జరిగింది. సన్‌రైజర్స్‌కు అన్ని రకాలుగా సహకరిస్తామని హెచ్‌సీఏ స్పష్టం చేసింది. ఈ సమావేశానికి హెచ్‌సీఏ అధ్యక్షుడు జగన్మోహన్ రావు దూరంగా ఉన్నారు. నిర్దేశిత 10 శాతం పాస్‌లు కాకుండా అదనంగా పాస్‌లు ఇవ్వాలని బెదిరించడంతో పాటు అనేక రకాలుగా తమను హెచ్‌సీఏ అధ్యక్షుడు ఇబ్బంది పెడుతున్నారని హెచ్‌సీఏ కోశాధికారికి సన్‌రైజర్స్ లేఖ రాయడం.. దీనిపై స్పందించిన తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హెచ్‌సీఏ వ్యవహారాలపై విజిలెన్స్ విచారణకు ఆదేశించడం తెలిసిందే.





# మెరిసిన ప్రభ్‌సిమ్రన్
# లఖ్‌నవూపై ఘనవిజయం




లఖ్‌నవూ: ఐపీఎల్-18లో పంజాబ్ కింగ్స్ వరుసగా రెండో విజయాన్నందుకుంది. మంగళవారం తిరుగులేని ఆధిపత్యాన్ని ప్రదర్శించిన ఆ జట్టు 8 వికెట్ల తేడాతో లఖ్‌నవూ సూపర్‌జెయింట్స్‌ను చిత్తుగా ఓడించింది. మొదట లఖ్‌నవూ 7 వికెట్లకు 171 పరుగులు చేసింది. పూరన్ (44బీ 30 బంతుల్లో 5ఐ4, 2ఐ6), బదోని (41బీ 33 బంతుల్లో 1ఐ4, 3ఐ6) రాణించారు. అర్ష్‌దీప్ (3/43), యాన్సెన్ (1/28), చాహల్ (1/36), మ్యాక్స్‌వెల్ (1/22), ఫెర్గూసన్ (1/26) లఖ్‌నవూను కట్టడి చేశారు. ప్రభ్‌సిమ్రన్ సింగ్ (69బీ 34 బంతుల్లో 9ఐ4, 3ఐ6), శ్రేయస్ అయ్యర్ (52 నాటౌట్‌బీ 30 బంతుల్లో 3ఐ4, 4ఐ6), నేహాల్ వధేరా (43 నాటౌట్‌బీ 25 బంతుల్లో 3ఐ4, 4ఐ6) విరుచుకుపడడంతో లక్ష్యాన్ని పంజాబ్ 16.2 ఓవర్లలో 2 వికెట్లు మాత్రమే కోల్పోయి ఛేదించింది.

**ఛేదన.. చెమటపట్టకుండా:** లఖ్‌నవూ కష్టపడ్డ అదే పిచ్‌పై ఛేదనలో పంజాబ్ చెలరేగిపోయింది. విధ్వంసక విన్యాసాలతో సునాయసంగా విజయాన్నందుకుంది. ఓపెనర్ ఆర్య (8) త్వరగా నిష్క్రమించినా.. మరో ఓపెనర్ ప్రభ్‌సిమ్రన్ చెలరేగిపోవడంతో స్కోరు బోర్డు పరుగులు పెట్టింది. మరోవైపు శ్రేయస్ నిలవగా.. ప్రభ్‌సిమ్రన్ ఎడాపెడా ఫోర్లు, సిక్సులు బాదేశాడు. బిష్ణోయ్ బౌలింగ్‌లో వరుసగా 4, 4, 6 కొట్టాడు. పవర్ ప్లే ముగిసేసరికి పంజాబ్ 62/1తో నిలిచింది. శ్రేయస్ కూడా జోరందుకోవడంతో లఖ్‌నవూ బౌలర్లకు ఉపశమనమే లేకపోయింది. ప్రభ్‌సిమ్రన్ 23 బంతుల్లో అర్ధశతకం పూర్తి చేయగా.. పదో ఓవర్లోనే పంజాబ్ స్కోరు వంద దాటింది. తర్వాతి ఓవర్లో ప్రభ్‌సిమ్రన్ ఔటైనా.. క్రీజులోకి వచ్చిన నేహాల్ మరింతగా రెచ్చిపోవడంతో పంజాబ్ వడివడిగా లక్ష్యం దిశగా సాగింది. నేహాల్... బిష్ణోయ్ ఓవర్లో రెండు సిక్సులు, ఫోర్.. శార్దూల్ బౌలింగ్‌లో వరుసగా 6, 6, 4 దంచేశాడు. మరోవైపు శ్రేయస్ కూడా జోరు కొనసాగించాడు. సమద్ బౌలింగ్‌లో సిక్స్‌తో మ్యాచ్‌ను ముగించాడు. శ్రేయస్-నేహాల్ జంట అభేద్యమైన మూడో వికెట్‌కు 37 బంతుల్లోనే 67 పరుగులు జోడించింది. ఛేదనలో పంజాబ్ తిరుగులేని ఆదిపత్యాన్ని ప్రదర్శించినా.. ఆ జట్టు విధ్వంసకారుడు ప్రభ్‌సిమ్రన్‌ను లఖ్‌నవూ ఫీల్డర్లు క్యాచ్ ఔట్‌తో వెనక్కి పంపిన తీరు ఆకట్టుకుంది. రాఠీ ఆఫ్‌స్టంప్ ఆవల వేసిన బంతిని ప్రభ్‌సిమ్రన్ డీప్ మిడ్‌వికెట్లోకి భారీ షాట్ ఆడగా.. బౌండరీ లైన్ వద్ద బదోని క్యాచ్ అందుకున్నాడు. కానీ నియంత్రించుకోవడం కష్టమని గ్రహించి.. బయట కాలు పెట్టే లోపు బంతిని లోపలికి గాల్లోకి విసిరాడు. అప్పటికే డీప్‌స్క్వేర్ లెగ్ నుంచి అక్కడి వచ్చిన బిష్ణోయ్.. ముందుకు దూకుతూ కళ్లు చెదిరే రీతిలో బంతిని అందుకున్నాడు.

**లఖ్‌నవూ కట్టడి:** మొదట పవర్ ప్లేలో అద్భుత బౌలింగ్‌తో పంజాబ్ మంచి ఫలితాన్ని రాబట్టింది. లఖ్‌నవూను కట్టడి చేయగలిగింది. టాస్ ఓడి బ్యాటింగ్‌కు దిగిన లఖ్‌నవూకు ఆరంభమే పెద్ద షాక్. ఆరు ఓవర్లు ముగిసే సరికి ఆ జట్టు 39 పరుగులకే మూడు వికెట్లు కోల్పోయి చిక్కుల్లో పడింది. పంజాబ్ కెప్టెన్ శ్రేయస్.. తన బౌలర్లను చక్కగా ఉపయోగించుకున్నాడు. అతడి ఫీల్డింగ్ ఏర్పాటు కూడా బాగుంది. అర్ష్‌దీప్ సింగ్ అద్భుతమైన బౌలింగ్‌తో ఆకట్టుకున్నాడు. అతడు తొలి ఓవర్లోనే మార్ష్‌ను ఔట్ చేయడం ద్వారా అతడు లఖ్‌నవూ పతనాన్ని ఆరంభించగా.. ధాటైన బ్యాటింగ్‌తో జోరు మీద కనిపించిన మార్‌క్రమ్ (28బీ 18 బంతుల్లో 4ఐ4, 1ఐ6)ను ఫెర్గూసన్ వెనక్కి పంపాడు. కెప్టెన్ పంత్ (2))ను చాహల్ నిలువనివ్వలేదు. పంత్ వరుసగా మూడో మ్యాచ్‌లో విఫలమయ్యాడు. అయితే కష్టాల్లో ఉన్న జట్టును పూరన్ ఆదుకున్నాడు. వికెట్లు చకచకా పడ్డ నేపథ్యంలో మొదట్లో జాగ్రత్తగా ఆడిన అతడు.. క్రమంగా బ్యాట్ ఝుళిపించాడు. చాహల్ ఓవర్లో రెండు ఫోర్లు, సిక్స్.. స్టాయినిస్ ఓవర్లో వరుసగా 6, 4 బాదేశాడు. కానీ 12వ ఓవర్లో చాహల్ అతణ్ని వెనక్కి పంపడంతో 54 పరుగుల భాగస్వామ్యానికి తెరపడింది. బదోని, మిల్లర్ (19) నిలిచినా.. వేగంగా పరుగులు రాలేదు. మిల్లర్ స్ట్రైక్ రొటేట్ చేయలేకపోయాడు .16వ ఓవర్లో అతడు నిష్క్రమించేటప్పటికి లఖ్‌నవూ స్కోరు 117. ఆఖర్లో సమద్ (27బీ 12 బంతుల్లో 2ఐ4, 2ఐ6) మెరవడంతో ఆ జట్టు స్కోరు 170 దాటింది. బదోని, సమద్ జంట 21 బంతుల్లోనే 47 పరుగులు జోడించింది. 18వ ఓవర్లో అర్ష్‌దీప్ 20 పరుగులు సమర్పించుకున్నాడు. అయితే ఆఖరి రెండు ఓవర్లలో రెండు వికెట్లు కోల్పోయిన లఖ్‌నవూ.. కేవలం 15 పరుగులే చేయగలిగింది.




## వచ్చే వన్డే ప్రపంచకప్ గెలవడమే నా లక్ష్యం

దిల్లీ: టీమ్‌ఇండియా స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లి కనీసం 2027 వరకు క్రికెట్లో కొనసాగాలనుకుంటున్నాడు. వచ్చే వన్డే ప్రపంచకప్ గెలవడమే తన తదుపరి లక్ష్యమని కోహ్లి పేర్కొన్నాడు. ఓ కార్యక్రమం సందర్భంగా తన తదుపరి లక్ష్యంపై కోహ్లి స్పందించాడు. "తర్వాతి లక్ష్యం ఏంటో తెలియదు. బహుశా 2027 ప్రపంచకప్ గెలవడం కావొచ్చు" అని అన్నాడు. తర్వాతి వన్డే ప్రపంచకప్ 2027లో దక్షిణాఫ్రికాలో జరుగుతుంది. 2023లో స్వదేశంలో జరిగిన ప్రపంచకప్‌లో భారత్ ఫైనల్లో ఆస్ట్రేలియా చేతిలో ఓడిపోయిన సంగతి తెలిసిదే. అయితే 765 పరుగులతో కోహ్లి 'ప్లేయర్ ఆఫ్ ద టోర్నమెంట్'గా నిలిచాడు. అయినా జట్టు ఓడిపోవడంతో అతడికి నిరాశ తప్పలేదు. అప్పటి నుంచి కోహ్లి, రోహిత్ వచ్చే వన్డే ప్రపంచకప్ వరకు కొనసాగడంపై ఊహాగానాలు సాగుతున్నాయి.



## శ్రేయస్‌కు మళ్లీ బీసీసీఐ కాంట్రాక్ట్!

ముంబయి: టీమ్‌ఇండియా స్టార్ బ్యాటర్ శ్రేయస్ అయ్యర్ తిరిగి బీసీసీఐ సెంట్రల్ కాంట్రాక్ట్ దక్కనుందని సమాచారం. శ్రేయస్ దేశవాళీ క్రికెట్ ఆడనందుకు ఆగ్రహించిన బోర్డు.. నిరుడు అతడికి కాంట్రాక్ట్ ఇవ్వని సంగతి తెలిసిందే. ఇషాన్ కిషన్ కూడా అదే కారణంతో కాంట్రాక్ట్ కోల్పోయాడు. ఆ తర్వాత తిరిగి వన్డే జట్టులో స్థానం సంపాదించిన శ్రేయస్.. ఛాంపియన్స్ ట్రోఫీలో భారత టాప్‌స్కోరర్‌గా నిలిచాడు. అయిదు మ్యాచ్‌ల్లో 243 పరుగులు చేశాడు. దేశవాళీ క్రికెట్లోనూ అతడు విశేషంగా రాణించాడు. ఈ రంజీ సీజన్లో అయిదు మ్యాచ్‌ల్లో శ్రేయస్ 68.57 సగటుతో 480 పరుగులు చేశాడు. సయ్యద్ ముస్తాక్ అలీలో 345 పరుగులతో నాలుగో అత్యధిక స్కోరర్‌గా నిలిచాడు. విజయ్ హజారే ట్రోఫీలో అయిదు మ్యాచ్‌ల్లో 325 పరుగులు చేశాడు. సగటు 325 కావడం విశేషం. ఈ నేపథ్యంలో శ్రేయస్‌కు తిరిగి సెంట్రల్ కాంట్రాక్ట్ దక్కనుందని ఓ బీసీసీఐ అధికారి చెప్పాడు. ఇషాన్ కిషన్‌కు మాత్రం కాంట్రాక్ట్ సందేహమే అని సమాచారం. టీ20 క్రికెట్ నుంచి రిటైర్మెంట్ ప్రకటించినప్పటికీ సీనియర్ ఆటగాళ్లు రోహిత్ శర్మ, విరాట్ కోహ్లిలను ఎం గ్రేడ్‌లో కొనసాగించనున్నట్లు తెలుస్తోంది. సాధారణంగా మూడు ఫార్మాట్లలో ఆడే ఆటగాళ్లకు ఎం గ్రేడ్ (రూ.7 కోట్లు) ఇస్తారు. నిరుడు కోహ్లి, రోహిత్‌తో పాటు జడేజా, బుమ్రాలకు మాత్రమే ఆ గ్రేడ్ కాంట్రాక్ట్ లభించింది.




## పవర్ ప్లేలో అశ్విన్‌తో బౌలింగ్ చేయించకండి

### భారత మాజీ క్రికెటర్ కృష్ణమాచారి శ్రీకాంత్

గతేడాది అంతర్జాతీయ క్రికెట్‌కు వీడ్కోలు పలికిన రవిచంద్రన్ అశ్విన్.. ఈ ఐపీఎల్ సీజన్‌లో చెన్నై సూపర్ కింగ్స్‌కు ఆడుతున్నాడు. అశ్విన్ దాదాపు 12 ఏళ్ల తర్వాత తిరిగి సొంత గూటికి చేరుకున్నాడు. ఒకప్పుడు తన స్పిన్ మయాజాలంతో ప్రత్యర్థి జట్టు ఆటగాళ్లకు చుక్కలు చూపించిన యాష్.. ఇప్పుడు పెద్దగా రాణించట్లేదు. భారీగా పరుగులు ఇవ్వడంతోపాటు వికెట్లూ తీయడం లేదు. మూడు మ్యాచ్‌ల్లో కలిపి 10 ఓవర్లు వేసిన అతను 9.90 ఎకానమీతో మూడు వికెట్లు తీశాడు. మరోవైపు, తొలి మ్యాచ్‌లో ముంబయిపై గెలిచిన చెన్నై.. తర్వాత రెండు మ్యాచ్‌ల్లో ఓడింది. ఈ నేపథ్యంలో సీఎస్కేకు భారత మాజీ ఆటగాడు కృష్ణమాచారి శ్రీకాంత్ పలు సూచనలు చేశాడు. పవర్ ప్లేలో అశ్విన్‌తో బౌలింగ్ చేయించొద్దని సూచించాడు. జట్టులో కొన్ని మార్పులు చేస్తే జట్టు తిరిగి గాడిలో పడుతుందన్నాడు.

'అశ్విన్‌ను ప్లేయింగ్ ఎలెవన్ నుంచి తప్పించొద్దు. కానీ, పవర్ ప్లేలో అతడితో బౌలింగ్ చేయించడం ఆపండి. రవీంద్ర జడేజా, నూర్ అహ్మద్‌తో కలిసి 7-18 ఓవర్ల మధ్య అశ్విన్ ప్రభావం చూపించగలడు. రాహుల్ త్రిపాఠిని తప్పించి అన్షుల్ కాంబోజ్‌కు అవకాశం ఇవ్వాలి. ఒవర్టన్ స్థానంలో దేవాన్ కాన్వేను తుది జట్టులోకి తీసుకోవాలి. శివమ్ దూబె ప్లేయింగ్ ఎలెవన్‌లో ఉండాలి. ఆండ్రీ సిద్ధార్థ్‌ను ఇంపాక్ట్ ప్లేయర్‌గా ఆడించాలి. పేసర్ ముకేశ్ చౌదరి కూడా మంచి ఆప్షన్. అతను గతంలో సీఎస్కే తరపున బాగా బౌలింగ్ చేశాడు' అని కృష్ణమాచారి శ్రీకాంత్ వివరించాడు. చెన్నై తదుపరి మ్యాచ్‌లో దిల్లీ క్యాపిటల్స్‌తో తలపడనుంది. ఏప్రిల్ 5న చెపాక్ వేదికగా ఈ మ్యాచ్ జరగనుంది.



## అల్లు అర్జున్ - త్రివిక్రమ్ మూవీ
## అక్టోబర్ నుంచి షూటింగ్ ప్రారంభం

'పుష్ప 2'లో తన మాస్ యాక్షన్‌తో మరోసారి ప్రేక్షకులను అలరించారు అల్లు అర్జున్. ఈ చిత్రం భారీ విజయాన్ని సొంతం చేసుకుంది. దీంతో తర్వాత చేయనున్న సినిమాపై ఆసక్తి నెలకొంది. ఈ ప్రాజెక్ట్‌పై తాజాగా నిర్మాత నాగవంశీ ఓ అప్‌డేట్ పంచుకున్నారు.

త్రివిక్రమ్ దర్శకత్వంలో బన్ని ఓ మూవీ చేయనున్న విషయం తెలిసిందే. ఇది పూర్తిగా మైథలాజికల్ జానర్ అని నాగవంశీ అన్నారు. సోషియో ఫాంటసీ చిత్రం కాదన్నారు. పురాణాల ఆధారంగానే అన్ని సన్నివేశాలు ఉంటాయన్నారు. అక్టోబర్ నుంచి షూటింగ్ ప్రారంభం కానుందని స్పష్టం చేశారు. ఇక ఈ సినిమాలో బన్ని.. కుమారస్వామిగా కనిపించనున్నారంటూ ఇటీవల వార్తలు వచ్చాయి. ఇప్పుడు నాగవంశీ కూడా మైథలాజికల్ జానర్ అని చెప్పడంతో బన్ని లుక్ ఎలా ఉంటుందా అని అభిమానులు ఎదురుచూస్తున్నారు. మరోవైపు ఎక్స్‌లోనూ ఈ హీరో కుమారస్వామిగా ఉన్న జీబ్లీ ఇమేజ్‌లు ట్రెండ్ అవుతున్నాయి.

## అజయ్ దేవగన్ మూవీలో ఐటమ్ సాంగ్...

మిల్కీ బ్యూటీ తమన్నా... ఐటమ్ సాంగ్ చేస్తే ఆ సినిమా సూపర్ హిట్ కావడం ఖాయం అనే సెంటిమెంట్ దేశ వ్యాప్తంగా నెలకొంది. తమన్నా ఏ భాషా చిత్రంలో ఐటమ్ సాంగ్ చేసినా... అది హిట్ కావడం గ్యారంటీ. రజనీకాంత్ 'జైలర్'లోనూ, 'స్త్రీ -2' సినిమాల్లోనూ తమన్నా చేసిన ఐటమ్ సాంగ్స్ ఆ మూవీ సక్సెస్ రేంజ్ ను పెంచేశాయి. దాంతో ఆమెతో ఒక్క సాంగ్ అయినా చేయించాలనే తాపత్రయం నిర్మాతలలో పెరిగిపోయింది.

తాజాగా తమన్నా భాటియా ఓ హిందీ సినిమాలో ఐటమ్ సాంగ్ కు రెడీ అయిపోయింది. అయితే... దీనిని ప్రమోషనల్ సాంగ్ గా మేకర్స్ ఉపయోగించుకో బోతున్నారు. అజయ్ దేవగన్ సరసన గతంలో 'హిమ్మత్ వాలా' హిందీ రీమేక్ లో నటించింది తమన్నా. మళ్ళీ ఇప్పుడు అజయ్ దేవ్ గన్ తాజా చిత్రం 'రైడ్ -2'లో ఆమె ఐటమ్ సాంగ్ చేయబోతోంది. ఈ పాటలో తమన్నాతో పాటు యో యో హనీసింగ్ కూడా నర్తించబోతున్నాడు. అలానే 'స్త్రీ -2' మూవీలోని తమన్నా ఐటమ్ సాంగ్ 'ఆజ్ కీ రాత్' కు కొరియోగ్రాఫర్ గా వ్యవహరించిన విజయ్ గంగూలీ దీనికి డాన్స్ మూమెంట్స్ కంపోజ్ చేస్తున్నాడు. ఇదే వారంలో రెండు రోజుల పాటు ముంబై స్టూడియో దీని చిత్రీకరణ జరుగబోతోంది. 'రైడ్ -2' మూవీలో అజయ్ దేవ్ గన్ ఐ.ఆర్.ఎస్. అధికారి అమయ్ పట్నాయక్‌గా నటించాడు. 2018లో వచ్చిన 'రైడ్' సినిమానే ఆ మధ్య రవితేజ 'మిస్టర్ బచ్చన్' పేరుతో రీమేక్ చేశాడు. ఇప్పుడీ 'రైడ్ -2' మే 1న విడుదల కాబోతోంది.





## 'కేజీయఫ్' స్థాయిలో 'కింగ్‌డమ్'..



ప్రెస్‌మీట్‌లో విజయ్ దేవరకొండ నటిస్తున్న 'కింగ్‌డమ్' గురించి కూడా నాగవంశీ మాట్లాడారు. గౌతమ్ తిన్ననూరి దర్శకత్వంలో రానున్న ఆ సినిమాలో యాక్షన్ సన్నివేశాలు 'కేజీయఫ్' స్థాయిలో ఉంటాయన్నారు. వాటికే అధిక ప్రాధాన్యత ఉంటుందన్నారు. ఆ సినిమాలో అన్ని లాజిక్‌లు ఉంటాయని.. సందేహాలన్నింటికీ గౌతమ్ తన వర్క్‌తో సమాధానమిస్తారని చెప్పారు. ఇది కచ్చితంగా హిట్ అవుతుందన్నారు. అలాగే రవితేజ హీరోగా తెరకెక్కుతున్న 'మాస్ జాతర' అనుకున్న సమయానికే రాకపోవచ్చని నాగవంశీ తెలిపారు. జులైలో ప్రేక్షకుల ముందుకు వస్తుందన్నారు.



## రియాలిటీ షోలు స్క్రిప్ట్‌లు కాదు..


ఓ ఇంటర్వ్యూలో మలైకా అరోరా రియాలిటీ షోల గురించి మాట్లాడారు. ఆ కార్యక్రమాలు మొత్తం స్క్రిప్ట్ ప్రకారం జరుగుతాయంటూ వస్తోన్న వార్తలపై స్పందించారు. కంటెస్టెంట్‌లు ప్రదర్శించే డ్యాన్స్ ఆధారంగానే జడ్జిమెంట్ ఇస్తామని పేర్కొన్నారు. "బయట నుంచి చూసే వారికి ఆ కార్యక్రమం మొత్తం స్క్రిప్ట్‌లా అనిపించడంలో తప్పులేదు.. ఎందుకంటే కొన్నిసార్లు డ్రామా ఆ స్థాయిలోనే ఉంటుంది. అక్కడ జరిగేవి ఒక్కోసారి న్యాయనిర్ణేతలకు చికాకు తెప్పిస్తాయి కూడా..! కానీ, ఆ పోటీలన్నీ న్యాయంగానే జరుగుతాయి" అని వెల్లడించారు.



## మెగా 157.. గ్యాంగ్ ఇదే!

చిరంజీవి హీరోగా అనిల్ రావిపూడి దర్శకత్వంలో ఓ సినిమా తెరకెక్కుతోన్న విషయం తెలిసిందే. 'మెగా 157' పేరుతో ప్రచారంలో ఉంది. తాజాగా ఈ సినిమా కోసం వర్క్ చేయనున్న వారి వివరాలను పంచుకుంటూ టీమ్ ఓ ప్రత్యేక వీడియో విడుదల చేసింది. అందులో ఇప్పటి వరకూ చిరంజీవి నటించిన సినిమాల్లోని పాత్రలను చెబుతూ ఒక్కొక్కరు వారు చేయనున్న వర్క్‌ను వివరించారు. 2026 సంక్రాంతికి ఈ సినిమా విడుదల కానున్నట్లు తెలిపారు. 'ఈ సంక్రాంతికి రఫ్ఫాడించేద్దాం' అంటూ వీడియో చివర్లో చిరంజీవి చెప్పిన డైలాగ్‌కు ఫ్యాన్స్ ఫిదా అవుతున్నారు.

## గంగూలీ బయోపిక్.. త్వరలోనే షూటింగ్ ప్రారంభం !



ప్రముఖ క్రికెటర్, టీమ్‌ఇండియా మాజీ కెప్టెన్ సౌరభ్ గంగూలీ జీవితం త్వరలో వెండితెరపైకి రానున్న విషయం తెలిసిందే. బాలీవుడ్ హీరో రాజ్‌కుమార్ రావు ఇందులో గంగూలీగా కనిపించనున్నారు. తాజాగా ఈ సినిమాకు సంబంధించిన కొన్ని వార్తలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. విక్రమాదిత్య మోత్వానే దర్శకత్వంలో రానున్న ఈ సినిమాను లవ్ రంజన్ నిర్మించనున్నారు. ఈ బయోపిక్‌ను భిన్నంగా రూపొందించాలని దర్శకనిర్మాతలు భావిస్తున్నారట. ప్రస్తుతం దీని ప్రీ-ప్రొడక్షన్ పనులు శరవేగంగా జరుగుతున్నాయని.. త్వరలోనే షూటింగ్ ప్రారంభం కానున్నట్లు వార్తలు వస్తున్నాయి. తొలి షెడ్యూల్ రెండు నెలలు ఉంటుందని టాక్. ఇప్పటికే ఈ షెడ్యూల్‌కు సంబంధించిన పనులన్నీ పూర్తయ్యాయని సమాచారం.

Printed, Edited by , Published and Owned by .M Chandrasekhar Address Plot No 12. Journalist. Colony .Near. B.T.R.Nagar. vaartha Office Back Side .KG Road. Kurnool. Andhra Pradesh .Pincode 518 001
Printed at Uttejitha printer's, KURNOOL. AP. Cell No. 9440140418, RNI APTEL/2008/24570 ,